యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరుగా టి వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఏ భాస్కర్ రావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, భువనగిరి ఆర్డీవో అమరేందర్, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నూతన జిల్లా కలెక్టరుకు స్వాగతం పలికారు. నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన వినయ్‌కృష్ణారెడ్డి బదిలీపై యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చారు.



నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

1

బుధవారం 02 ఆగస్టు 2023

నర్సరీ, క్రీడా ప్రాంగణాన్ని సందర్శించిన ఎంపీడీవో

నవతెలంగాణ- చందూర్

గట్టుప్పల్ మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణాన్ని, నర్సరీని, పల్లె ప్రకృతి వనాన్ని మంగళవారం చందూర్ ఎంపీడీవో యాకూబ్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుమారి ఇడం రోజా, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం, కార్యదర్శి షఫీ లతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో విరివిగా మొక్కలు నాటి మొదటి ఒరుసలో ఉండాలని కోరారు. గ్రామంలో వున్న పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్, తెరటుపల్లి పంచాయతీ కార్యదర్శి శివ, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.



- ప్రభుత్వ భూమి కనిపిస్తే కతం
- బినామీ పేర్లతో బిందాస్ దందా
- అధికార పార్టీ అండదండలతో భూ దందాలు
- పేదలకు దక్కాల్సిన భూమిపై కన్నేసిన ప్రజాప్రతినిధి

నాన్నకు ప్రేమతో...

నాలుగు గుంటల భూమి కబ్జా

ఆయన అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధి.. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టనష్టాలను తెలుసుకుంటూ వారి సమస్యలను పరిష్కరించాల్సిన నాయకుడు అతడు..... తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు మేలు చేయాల్సిన ఆ నాయకుడు అవేమీ పట్టనట్లుగా అధికారం వచ్చాక తన అసలు రూపాన్ని బయటపెట్టాడు.ఆనాటి నుండి కంటికి కనిపించే అనేక దందాలకు తెరలేపి అక్రమార్జనకు శ్రీకారం చుట్టాడు.తన అక్రమ మార్గానికి కొంతమంది బినామీలను సృష్టించుకుని తన చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమిపై కన్నేసి బిందాస్‌గా దందాను మొదలుపెట్టాడు.తనకున్న పలుకుబడితో పాటు అధికార పార్టీకి చెందిన కొంతమంది బడానాయకుల అండదండలతో యథేచ్ఛగా తన భూ దందాలు చేస్తూ నిజమైన పేదలకు, అర్హులకు దక్కాల్సిన ప్రభుత్వ భూములను మాయం చేస్తూ అడ్డు వచ్చిన వారిని తన అనుచరులతో బెదిరింపులకు పాల్పడుతున్నాడు.మిర్యాలగూడకు చెందిన ఆరో వార్డు కౌన్సిలర్ సాతినేని శ్రీనివాసరావు .

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలోని హైదరాపురం సమీపంలో గల 5 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు తన తండ్రి పేరుతో మొదటగా కబ్జాకు తెరలేపాడు.తన తండ్రి సమాధి నిర్మాణం కోసం ఏకంగా నాలుగు గుంటల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దాని చుట్టూ పది అడుగుల ఎత్తున ప్రహరీని సైతం నిర్మించుకున్నాడు.. అంతేకాకుండా ఈ సమాధి గోడలకు ఇరువైపులా మరొకరు రాకుండా తన బినామీల పేర్లతో దర్జాగా దాదాపు 26 గుంటల భూమిని కబ్జా చేశాడు. దాంతోపాటు మిగిలి ఉన్న భూమిని సైతం ఆక్రమించుకోవడానికి అన్ని సిద్ధం చేసుకున్నా ఇదేమని అడిగే అధికారి లేకపోవడంతో పాటు అడ్డు వచ్చిన వారిని బెదిరిస్తూ ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు పలు ఆరోపణలు సైతం వినపడుతున్నాయి. ఇందిరమ్మకాలనీలో ప్రభుత్వభూములు ఎక్కువగా ఉన్నందున దేనిని వదలకుండా పేదలకు పట్టాల పేరుతో తన అనుకున్న బినామీలతో ఆక్రమణలు చేస్తున్నట్టు పలు ఆరోపణలు సైతం ఉన్నాయి.అంతేకాకుండా ఇందిరమ్మకాలనీలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కన గల దాదాపు 20 గుంటల భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు సైతం ప్రారంభించాడు. అది కాకుండా సర్వే నెంబర్ 5 లో ప్రభుత్వ భూమి దాదాపుగా 6 ఎకరాలకు పైగా ఉండగా ఇందులో దాదాపు ఇతని కబ్జా సామ్రాజ్యంలో చేరింది..ఇంతగా భూ ఆక్రమణలకు పాల్పడుతున్న సదరు ప్రజాప్రతినిధిపై అధికారులు మాత్రం పట్టినట్లుగా వ్యవహరించడంలో ఉన్న నిగుడార్థం అర్థం కావడం లేదు.ఎవరైనా భూ కబ్జాలపై సదరు అధికారులకు ఫిర్యాదు చేస్తే ఏదో తూతూ మంత్రంగా రావడం సర్వే చేయడం ఆ తర్వాత వదిలేయడం నిత్యకృత్యంగా మారింది.

సెటిల్మెంట్ అంతా స్టేషన్‌లోనే...

సదరు వార్డు కౌన్సిలర్ ఇందిరమ్మ కాలనీలోని చుట్టుపక్కల ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేస్తే వారిపై తన బినామీలతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయిస్తాడు.ఆపై వారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి భయపెడతాడు.ఆ తర్వాత పోలీసులతో మంతనాలు జరిపి వారితో ఒక సయోధ్య చేసుకుని అంతకుముందు కబ్జాలో ఉన్న వారికి అంతో ఇంతో ఇచ్చి ఆ భూమిని కబ్జా చేయడం ఇతని రోజువారి దినచర్యగా మారింది.ఇందులో పోలీస్ అధికారుల సైతం ఇతని ప్రలోభాలకు లొంగిపోవడం కొసమెరుపు.

ఆవార్డు కౌన్సిలర్ దందాలకు అధికారులు సైతం వెనకడుగు

ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు కబ్జాలకు పాల్పడుతున్న సదరు వార్డు కౌన్సిలర్ ఆగడాలకు అడ్డు వేయాల్సి ఉన్నప్పటికీ ఏమాత్రం చలనం లేకుండా వ్యవహరించడంలో ఉన్న పరమార్థం అర్థం కావడం లేదు. అధికారులు సైతం ఇతని బెదిరింపులకు లొంగిపోయి వ్యవహరిస్తున్నారని ఆరోపణలు సైతం వినపడుతున్నాయి.కంటికి ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నట్టు కనబడుతున్నప్పటికీ ఇతనిపై చర్యలు తీసుకోవడంలో మాత్రం వెనకడుగు వేయడం పట్ల సర్వత్ర విమర్శలు వినపడుతున్నాయి. కొంతమంది అధికారులు సదరు వార్డ్ కౌన్సిలర్ కబ్జా చేసిన భూమిపైకి వెళ్లి ప్రశ్నిస్తే వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల నుండి బడా ప్రజాప్రతినిధుల నుండి ఫోన్ రావడం ఆపై అక్కడి నుండి ఆ అధికారి వెళ్లడం జరగడం జరుగుతుందని పలువురు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ భూదందాలకు పాల్పడుతున్న సదరు ప్రజాప్రతినిధిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

నా దృష్టికి రాలేదు: తహసీల్దార్ అనిల్‌కుమార్

సర్వే నెంబర్5లో హైదారాపురం వద్ద భూమి కబ్జా విషయంపై నా దృష్టికి రాలేదు. దీనిపై కిందిస్థాయి అధికారుల నుంచి వివరాలు సేకరించి చర్యలు తీసుకుంటాం.

సాయుధ పోరాట యోధులు , స్ఫూర్తిదాత కాచం కృష్ణమూర్తి

- స్ఫూర్తితో కూలీ, భూమి పోరాటాలకు సిద్ధం కావాలి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ - భువనగిరి

భూమికోసం, భుక్తి కోసం, పీడిత, తాడిత ప్రజల విముక్తి కోసం రాచరిక వ్యవస్థకు, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా బక్క చిక్కిన పేదలను ఒకటి చేసి వారి చేత బంధుకూలు పట్టించి సాయుధ పోరాటంలో ముందు నడిచిన సాయుధ పోరాట యోధుడు, వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన భూ పోరాటాల దిక్సూచి కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 17వ వర్ధంతి స్ఫూర్తితో పేదలు వ్యవసాయ కూలీలు కూలీ, భూమి పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, శాసనమండలి మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 17వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీతారాములు పాల్గొని మాట్లాడుతూ ఆనాడు వెట్టి చాకిరికి, దోపిడికి, బానిస విధానానికి ఆత్మగౌరవ పోరాటాలు, భూమి బుక్తి విముక్తి పోరాటాలు నిర్వహిస్తే ప్రజలు నేటి వరకు స్వేచ్ఛగా జీవిస్తున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన 9 సంవత్సరాల కాలంలో ప్రజలు అనేక రకాలైన బాధలకు, దౌర్జన్యాలకు, దోపిడీలకు, హత్యలకు, అత్యాచారాలకు, సాంఘిక బహిష్కరణలకు గురవుతూ మనుషుల మధ్యన విద్వేషాలు, వివక్షత లాంటి అనేక రకాలైన సమస్యలతో నిత్యము ఆవేదన చెందుతూ అభద్రత భావముతో జీవిస్తున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. ప్రజల రక్షణ కోసం వారి హక్కులను కాపాడడం కోసం పాటుపడవలసిన బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. భారతదేశాన్ని భారతదేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి మొత్తం ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేసి పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ బిజెపి మరోసారి దేశంలో అధికారంలోకి వస్తే ప్రజలకు రక్షణ కరువైతాదని, ఈ దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్తారని విమర్శించారు. ఆనాడు దేశ స్వాతంత్రం కోసం, రజకార్లకు వ్యతిరేకంగా, భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా ఏ విధంగా నైతే ప్రజలు పోరాటాలు నిర్వహించారో ఈనాడు అదే స్ఫూర్తితో మతోన్మాద బిజెపిని దేశంలో గద్దె దింపడానికి అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడాలని సీతారాములు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ , వ్యవసాయ కార్మిక సంఘం మరియు ప్రజా సంఘాల నాయకులు వీర్లపల్లి ముత్యాలు, అన్నంపట్ల కృష్ణ, ఎస్.కే. లతీఫ్, జిట్టా అంజిరెడ్డి, మంచాల మధు, కృష్ణ పాల్గొన్నారు.

మహిళా రక్షణలో షీటీమ్స్ బృందాలు

- ఫిర్యాదుల స్వీకరణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం
- మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు
- రెండు నెలల్లో 40 ఫిర్యాదుల పరిష్కారం
- ఎస్పీ కె.అపూర్వ రావు

నవతెలంగాణ- నల్గొండకలెక్టరేట్

జిల్లాలో షీటీమ్ బృందాలు మహిళల భద్రత కోసం అను నిత్యం నిఘా పెడుతూ పని చేస్తున్నాయని, ఎవరైనా ఆకతాయిలు మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అపూర్వరావు మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లాలో సిఐ స్థాయి అధికారి అధ్వర్యంలో ప్రతి సబ్ డివిజన్ కి ఒక షి టీమ్ బృందాన్ని ఏర్పాటు చేసి కళాశాలలు,పాఠశాలలు, బస్ స్టాండ్ లలో రద్దీ గల ప్రదేశాలలో నిఘా పెడుతూన్నమని తెలిపారు. విద్యార్థినులకు,మహిళాలకు బద్రత పైన సామాజిక మద్యమాల పట్ల పాఠశాలలు, కళాశాలలో పోలీస్ కళా బృందం చేత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సామాజిక మధ్యమాల పట్ల విద్యార్థినులు మహిళలు జాగ్రత్త గా ఉండాలని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కోసం పటిష్టమైన నిఘా షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు కళాశాల,పాఠశాల లలో అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని తెలిపారు.విద్యార్థునులకు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని,ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎవరైన ఆకతాయిలు వేదింపులకు గురి చేస్తే డయల్ 100 గానీ, షి టీమ్ నెంబర్ - 8712670235 సంబంధిత పోలీస్ స్టేషన్ కి పిర్యాదు చేయాలని తెలిపారు.



బౌద్ధం మ్యూజియానికి స్థల పరిశీలన

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న బౌద్ధ క్షేత్ర శిలాసంపదను రక్షించేందుకు నూతన మ్యూజియం ఏర్పాటు చేయాలని మంగళవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్‌లు స్థలపరిశీలన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బౌద్ధ క్షేత్ర గుట్ట కింద మ్యూజియంలో ఏర్పాటు చేస్తే సందర్శకులకు అందు బాటులో ఉండడమే కాకుండా యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు.మ్యూజియంలో ఉన్న శిలా సంపదను రక్షించేందుకు తాత్కాలిక భవనం ఏర్పాటు కోసం యుద్ధ ప్రతిపాదికన నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం ఉన్న మ్యూజియం భవనం శిథిలావస్థలో ఉండడంతో ముందు జాగ్రత్తగా నూతన భవనం నిర్మించి ఇలా సంపదను తరలించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్కియాలజిస్ట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య, కలెక్టర్ వెంకట్రావు,డిప్యూటీ డైరెక్టర్ ఇంజనీరింగ్ విభాగం బి.నారాయణ, డిప్యూటీ డైరెక్టర్ మ్యూజియమ్స్ పి.నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ డి.బుజ్జి, ఆర్డీఓ వీరబ్రహ్మచారి,తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, సర్పంచ్ గట్టునర్సింహారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుసమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, రైతు సమన్వయ సమితిజిల్లా సభ్యులు పొదిల రమేష్,మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ యారాల రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు పేరాల యాదగిరి, మల్యాలఅశోక్,బోయిన లింగమల్లు, సత్తిరెడ్డి, చిలుకూరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో నిర్లక్ష్యం వీడాలి

- మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నీటి సరఫరా లో నిర్లక్ష్యం వీడాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ రమణాచారి సంబంధిత సిబ్బందికి సూచించారు. మంగళవారం పానగల్ రోడ్ లో ఉన్న ఫిల్టర్ బెడ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు అవసరానికి మించి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. రూరల్ కు సంబంధించి 16 ఎంఎల్డి, నల్లగొండ మున్సిపాలిటీకి సంబంధించి 18 నుండి 19 ఎంఎల్డి నీటిని సప్లై చేస్తున్నట్లు పేర్కొన్నారు. మోటార్లు నిరంతరం నడుస్తున్నాయని కావలసిన జనరేటర్ ను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. వర్షాకాలం దృష్ట్యా టర్బో టెస్ట్,రెసిడ్యూల్ క్లోరిన్ టెస్టుల శాతాన్ని పెంచాలని, ఓవర్ హెడ్ ట్యాంకుల వద్ద టెస్టులను చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ దిలీప్, రవీందర్, ఏసీపి నాగిరెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

పోచంపల్లిలో సీతా కళ్యాణ వైభోగమే సినిమా షూటింగ్ సందడి

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

పోచంపల్లి పట్టణ కేంద్రంలో సీతా కళ్యాణ వైభోగమే సినిమా షూటింగ్ జరుపుకుంటోంది. మంగళవారం ఒక క్రర కోత మిషన్ లో నూతన నటుడు సుమన్, గరీమా చౌహాన్ హీరో హీరోయిన్, విలన్ ల పై కొన్ని సన్ని వేషాలను చిత్రీకరించారు. సతీష్ పరమవేద దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా రాచాల యుగంధర్ నిర్మిస్తున్న ఈ సినిమాకు ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత 'దిల్' రాజు క్లాప్ ఇచ్చారు.ఓ తండ్రి తన కూతురుపై పెంచుకున్న ప్రేమ ఎలాంటి పరిస్థితులకు దారి తీసిందనేదే ఈ చిత్రకథ "ఊరికి ఉత్తరాన' చిత్రంతో టాలీవుడ్ కు పరిచయమయ్యాడు దర్శకుడు సతీష్.



జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, పట్టాలు ఇవ్వాలి

- కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలి
- చెవిలో పువ్వు పెట్టుకొని జర్నలిస్టుల ధర్నా



నవతెలంగాణ-మిర్యాలగూడ

జర్నలిస్టులకు ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్ల స్థలాలు కేటాయించి పట్టాలు వెంటనే ఇవ్వాలని జర్నలిస్టులు మంగళవారం వినూత్నంగా ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు.సుమారు మూడు గంటల పాటు ధర్నా నిర్వహించగా సీపీఐ(ఎం),కాంగ్రెస్, సీపీఐ, బీజేపీ, టీడీపీ, బీఎస్పీ, ఏఐఎఫ్‌బీ, ఇతర ప్రజాసంఘాల నాయకులు జర్నలిస్టులకు సంఘీభావంగా మద్దతు తెలిపారు.కబ్జాదారు నుండి ప్రభుత్వ భూములు కాపాడాలని, అధికారులు పాలకులు నిర్లక్ష్యం విడనాడి అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలను అరికట్టాలని, ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని నినాదాలు చేశారు.అనంతరం ఆర్డీఓ కార్యాలయంలోని డీఏఓ రాధాకు వినతిపత్రం అందజేశారు.



ఆగస్టు 15లోగా పట్టాలు అందజేయాలి మాజీ ఎమ్మెల్యే జులకంటి

నిత్యం సామాజిక బాధ్యతలు ప్రజాసేవలో ఉండే జర్నలిస్టు పట్ల అధికారులు పాలకులు నిర్లక్ష్యం వీడి ఆగస్టు 15లోగా ఇళ్లస్థలాల పట్టాలు అందజేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.తాను శాసనసభ్యుడిగా ఉన్న కాలంలో కొంతమంది జర్నలిస్టులకు ఇలాంటి వివాదాలు లేని ఇంటి స్థలాలు కేటాయించాలని అదే మాదిరిగా ప్రస్తుతం జర్నలిస్టులకు వివాదాలు లేని ఇండస్థలాలను కేటాయించాలని కోరారు.పాలకులు, అధికారుల హామీ మేరకు ప్రభుత్వ భూమి గుర్తించి రూ.10 లక్షలు ఖర్చు చేసి భూమిని చదును చేసుకుంటే అధికార పార్టీ నాయకులు ఇప్పుడు అడ్డుపడడం సరికాదన్నారు.వారికి ఎలాంటి పత్రాలు లేకపోయినప్పటికీ అధికారులు, పాలకులు వారికే వత్తాసు పలికి జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.జర్నలిస్టులో న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆగస్టు 15 స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా వారికి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

నాన్న పేరుతో 10 గుంటల భూమిని కబ్జా చేసిన కౌన్సిలర్ కాంగ్రెస్ మున్సిపల్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి

నాన్న పేరుతో 10 గుంటల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి 10 ఫీట్ల ఎత్తు మేరకు పారి గోడ నిర్మించారని కాంగ్రెస్ మున్సిపల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ఆరోపించారు. విలువైన భూమిని కబ్జా చేసిన అధికారులు పట్టించుకోవడం శోచనీయమన్నారు. ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజల పక్షాన నిలబడే జర్నలిస్టులు ఇండ్లస్థలాల కోసం రోడ్ ఎక్కటం బాధాకర విషయమన్నారు.గుండ్ల రాళ్లతో కూడిన ప్రభుత్వ భూమిని చదును చేసుకోమని చెప్పి ఇప్పుడు అధికార పార్టీ కార్యకర్తలను అడ్డగించడం దుర్మార్గమైన చర్య అన్నారు.దీనికి అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వకపోతే మరో మూడు నెలలో వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు మంచి భూములను కేటాయిస్తామని చెప్పారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు

తక్షణమే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు.జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వ భూమిని చదును చేసుకుంటే ఆ భూమి వారికి దక్కకుండా తమ పార్టీ నాయకులతో అడ్డు పడేలా చేయడం సరికాదన్నారు.ఆగస్టు 15 లోగా జర్నలిస్టులకు ఇండస్థలాలు ఇవ్వకపోతే జర్నలిస్టులు చేపట్టే ఉద్యమాలకు పూర్తి మద్దతు ప్రకటిస్తామని చెప్పారు.

బలమైన ఉద్యమాలు చేపట్టాలి బీఎస్పీ రాష్ట్ర నాయకులు దాక్టర్ జే. రాజు

పేదరికంలో మగ్గుతున్న జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, దీనికోసం బలమైన ఉద్యమాలు చేపట్టాలని డాక్టర్ జయరాజు కోరారు.జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి ఉద్యమాలు చేసి ఇళ్లస్థలాలను సాధించుకోవాలని దీనికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు.

జర్నలిస్టుల ఆందోళనకు మద్దతు టీడీపీ, ఏఐఎఫ్‌బీ,ప్రజా సంఘాలు

జర్నలిస్టుల ఆందోళనకు తమ పూర్తి మద్దతిస్తామని టీడీపీ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్,ఏఐఎఫ్‌బీ జిల్లా అధ్యక్షులు పరంగి రాము, ప్రజా సంఘాల నాయకులు సిద్దునాయక్, దినేష్ ఎరుకల హక్కుల పోరాట సంఘం రాష్ట్ర నాయకులు వజ్రగిరి అంజయ్య తెలిపారు.ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి సొంత పార్టీ కార్యకర్తలతో అడ్డుపడేలా చేయడం సరికాదన్నారు.వీరితో పాటు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్ ఇతర నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వాల్సిందే బీజేపీ నియోజకవర్గనాయకులు శ్రీనివాసరావు

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని బీజేపీ నియోజవర్గ నాయకులు సాదినేని శ్రీనివాసరావు కోరారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు ఇప్పటివరకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం దారుమన్నారు.స్థలాల కోసం జర్నలిస్టులు రోడ్డెక్కడం శోచనీయమన్నారు.తెలంగాణ ప్రభుత్వంలో కబ్జాల మాయంగా మారిందని ఇలాంటి ప్రభుత్వానికి ఓడించి బుద్ధి చెప్పాలని కోరారు.జర్నలిస్టులకు తమ పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీతోద్దీన్,జర్నలిస్టులు ఆయూబ్, వెంకన్న, మహేష్, అస్లాం, నజిమోద్దీన్, మంద సైదులు, వంశీ, బాస్కర్ మనోజ్, నరేందర్‌రెడ్డి, నాగాచారి, రమేష్, జయరాజు, అరుణ్, నాగరాజు, బండ వేణుగోపాల్‌రెడ్డి, రమేష్‌నాయక్, రామకృష్ణ, ఉమర్, రఫీ, నాగేందర్, శ్రీను, శ్యామ్, నర్సింహ, సైదులు, మహేష్, సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, ఉమ మహేశ్వర్, వినయ్, సాగర్, మధు, శ్రీను, బురన్,తదితరులు పాల్గొన్నారు.



మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.మంగళవారం ఆయన తన చాంబర్లో మున్సిపల్ కమిషనర్లతో సమావేశమై మున్సిపాలిటీలలో చేపట్టిన అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న టియుఎఫ్ఐ డిసి పనులకు సంబంధించి డ్రైనేజీలు, రోడ్లు, సుందరీకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని, వైకుంఠధామాలు, సమీకృత వెజ్ నాన్ వెజ్ భవన నిర్మాణాలు, మోడ్రన్ దోబీఘట్ నిర్మాణం, క్రీడా ప్రాంగణాలు, పట్టణ ప్రకృతి వనాలు, నర్సరీలు యొక్క నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, హరితహారంలో మున్సిపాలిటీల లక్ష్యాన్ని నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆర్టీసీ విలీనంలో కార్మికుల హక్కులకు చట్టబద్ధత కల్పించాలి

- ఆర్టీసీ విలీనంలో కార్మికుల హక్కులకు చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందు వరుసలో నిలబడి పోరాటం చేసిన ఆర్టీసీ కార్మికులు 10 సంవత్సరాల నుండి 2017, 2021 వేతన సవరణకు ఎదురుచూస్తున్నా సమయంలో ప్రభుత్వం ఆర్టీసీని, కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు క్యాబినెట్ మీటింగ్ లో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, విలీన ప్రక్రియలో కార్మికుల హక్కులకు చట్టబద్ధత కల్పించాలని స్టాఫ్అండ్‌వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.క్యాబినెట్ లో ఉద్యోగుల జీతాల పెంపు ,వేతన సవరణ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలపై ప్రకటన చేస్తే విశ్వాసం పెరిగేదని విలీన ప్రక్రియలో అసెంబ్లీలో పెట్టె బిల్లు పై స్పష్టం చేయాలనీ డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2020లో కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన నాటి నుండి నేటి వరకు అక్కడి కార్మికులు తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు.హక్కులను హరించి ప్రభుత్వ ఉద్యోగులు అంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు.యస్.ఆర్.బి.యస్,యస్.బి.టి మెడికల్ బెనిఫిట్స్, పెన్షన్ తదితర స్కీంలను అక్కడి ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు.అపరిమిత వైద్య సదుపాయం తీసేసి ఈ.హెచ్.యస్ స్కీ ను తేవడం వలన వైద్యం సకాలంలో అందక చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.కార్మికులు అడుగుతున్నా డిమాండ్లను తమ సంఘం ఆధ్వర్యంలో త్వరలో సమగ్ర నివేదికను ఉపసంఘానికి అందిస్తామన్నారు. ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకెళ్లి మెరుగైన ప్రజారవాణాను ప్రజలకు అందించే కార్మికుల డిమాండ్ల పట్ల సానుకూలంగా వుండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



కొండమల్లేపల్లిలో పెరుగుతున్న కండ్ల కలక కేసులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

వర్షాలు, వాతావరణ కాలుష్యం కారణంగా గాలి ద్వారా సోకే కళ్లకలక వైరస్ కొండమల్లపల్లి పట్టణంలో రోజురోజుకు ఒకరి నుంచి మరో వ్యక్తి వైరస్ సోకడంతో కళ్లకలక కేసులు పెరిగిపోతున్నాయి.వారం రోజుల కింద హైదరాబాదులో బయటపడిన ఈ వైరస్ కేసులు ఇప్పుడు కొండమల్లేపల్లి పట్టణంలో పలువురు వ్యక్తులకు సోకుతుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఈ వ్యాధి బారిన పడిన పిల్లలు, పెద్దలు వారి కళ్ల ఎర్రగా మారి కంటిరెప్పల వాపు వస్తూ నొప్పి రావడంతో ప్రజలు ఇతర పనులు చేసుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆయా ప్రయివేట్ క్లినిక్‌లలోకి వెళ్లి వైద్యపరీక్షలు చేయించుకున్నారు.

విద్యతోనే ఆడపిల్లకు భవిష్యత్

•కేసీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి



నిడమనూరు:విద్యతోనే ఆడపిల్లలకు భవిష్యత్ అని కేసీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని ముకుందాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫౌండేషన్ అధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ బాలు, వైస్ఎంపీపీ బైరెడ్డి వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు ,సాయి, అరుణ్, ప్రసాద్,ఫైజల్అలీ పాల్గొన్నారు.

భూమి, కూలి పోరాటాలే కృష్ణమూర్తికి నిజమైన నివాళి



•నారి ఐలయ్య
నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 17 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం దొడ్డి కొమురయ్య భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య మాట్లాడుతూ కాచం కృష్ణమూర్తి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట ఉద్యమానికి సారధ్యం వహించారన్నారు. ప్రజలను చైతన్య పరిచి ఆంధ్ర మహాసభ పేరిట ఉద్యమాలు నిర్వహించిన ఉద్యమ స్ఫూర్తిని నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం, ఈఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య , నలపరాజు సైదులు, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, జిల్లా ఆఫీస్ బేరర్స్ కత్తుల లింగస్వామి, మన్నెం బిక్షం, గండమల రాములు, నల్లగొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు కట్టా అంజయ్య,గోలి నర్సింహ,పట్టణ అధ్యక్షులు రుద్రాక్ష యాదయ్య, తెలకలపల్లి శ్రీను,బోడ ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్:తెలంగాణ సాయుధ పోరాటంలో లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసి భూ ఉద్యమ సారధిగా కృష్ణమూర్తి నిలిచారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అమరవీరుల స్మారక భవనంలో కృష్ణమూర్తి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.
భూమికోసం, భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలకపాత్ర వహించి లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన మహోన్నత విప్లవ వీరుడు కృష్ణమూర్తి గారని వారి సేవలను కొనియాడారు. భూమి పంచాలి కూలి పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులను పేదలను ఏకం చేసి ఉద్యమాలను ఉధృతం చేసిన మహా నాయకుడు కృష్ణమూర్తి అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నో పోరాటాలకు రూపకల్పిగా ఉండి నడిపించిన నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కృష్ణారెడ్డి, సిఐటియు నాయకులు వంటపాక వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి లుర్దు మారయ్య, నాయకులు ఏర్పుల తాజేశ్వర్, గోలి మల్లయ్య, వంటపాక కృష్ణ, నాగయ్య పాల్గొన్నారు.



చిట్యాల : తెలంగాణ సాయుధ పోరాట విప్లవ యోధుడు అమరజీవి కామ్రేడ్ కృష్ణమూర్తి జీవితం నేటి తరానికి ఆదర్శమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి తెలిపారు. మంగళవారం చిట్యాల మండలం నేరడ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కృష్ణమూర్తి 17వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజ్ఞాత జీవితంలో రాజన్నగా కృష్ణమూర్తి వెలిగొందాడని, రాజన్న పేరు మారు మోగిందని తెలిపారు. కృష్ణమూర్తి జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చిట్యాల మండల అధ్యక్షులు కల్లూరి కుమారస్వామి, నాయకులు, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి ఎల్లయ్య, చిలువేరు బిక్షం, ఐతరాజు కృష్ణయ్య, వరికుప్పల యాదయ్య, ఐత రాజు అంజయ్య, గొలుసుల అంజయ్య, ఐతరాజు నరసింహ, కల్లూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంక్షేమంలో ఆదర్శం

•జెడ్పీచైర్మెన్ బండ నరేందర్ రెడ్డి,
ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
నవతెలంగాణ- నార్కట్‌పల్లి



తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు భారతదేశం లో నే ఆదర్శంగా ఉన్నాయని జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో నార్కట్ పల్లి మండంలోని వివిధ గ్రామాలకు చెందిన మంజూరైన 44 మంది లబ్దిదారులకు మంజూరైన 45 లక్షల విలువ గల కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు, 25 మంది లబ్దిదారులకు మంజూరైన 12 లక్షల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను, నలుగురి లబ్ధిదారులకు మంజూరైన 4 లక్షల విలువ గల మైనార్టీ కార్పొరేషన్ చెక్కులను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో దేశంలో ఎక్కడ లేని విధంగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ఉచిత విద్యుత్తు ,రైతుబంధు, రైతు భీమా , కెసిఆర్ కిట్టు, కంటి వెలుగు, ఇలా ప్రతి పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతుంటే దేశం అనుసరిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, తహసిల్దార్ పులి సైదులు గౌడ్, ఎంపీటీసీలు దుబ్బాక పావని శ్రీధర్ కనుకు అంజయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి, ఎల్లారెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మెన్ నారాయణరెడ్డి, సర్పంచులు కర్నాటక ఉపేందర్ ఆది మల్ల లింగస్వామి, పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, గిరిదావార్ తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

సమైక్యనగర్‌లో అలముకున్న విషాదఛాయలు

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని గొల్లపల్లి సమైక్యనగర్ కాలనీలోని కొండ్రెడ్డి జంగయ్య చనిపోయిన వార్త వినగానే సమైక్య నగర్ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి .మృతునికి ముగ్గురు కుమారులు.చాలా చిన్న వయస్సులోనే ఉండడం గమనార్హం.కొండ్రెడ్డి జంగయ్య మరణ వార్త విని దిశ దశ నలదిక్కుల నుండి జనాలు కదిలారు.ఎంతోమంది ప్రజాప్రతినిధులు,సంఘాలనాయకులు కుటుంబసభ్యులను పరామర్శించారు.బీఆర్ఎస్ జిల్లా నాయకులు వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. నల్లగొండ జిల్లా దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య, తెలంగాణ అమరవీరుల ఆశ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు, గౌడ సంఘం చింతపల్లి మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్య గౌడ్ మృత్యునికి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సాయం అందజేయాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో అనంతల పెద్ద సంగే గౌడ్, అనంతల మల్లేష్ గౌడ్, వికలాంగుల జిల్లా నాయకులు జిల్లా నరసింహ గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కురుమేటి భీమయ్య పాల్గొన్నారు.

సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోవాలి

నాంపల్లి: ఉపాధ్యాయులు ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిష్కరించుకోవాలని, కానీ పత్రికాప్రకటనలు చేయొద్దని నాంపల్లి మండల విద్యాధికారి గురువారావు ఉపాధ్యాయ సంఘాలకు సూచించారు.కొన్ని రోజులుగా నాంపల్లి మండలంలో ఉపాధ్యాయ సంఘాల వారు ఒక సంఘంపై మరొక సంఘం ఆరోపణలు చేసుకుంటూ పత్రికలకు ఎక్కడంతో మంగళవారం మండల విద్యాధికారి గురువారావు సంఘాల సమన్వయ సమావేశం నిర్వహించారు.సంఘాల బాధ్యులకు పలు సూచనలు చేశారు.ఒకరిపై మరొకరు పత్రికాముఖంగా ఆరోపణలు చేసుకోవడం, ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఒకరికొకరు కించపరిచే విధంగా ఉండడం మంచిది కాదన్నారు.మనమంతా విద్యార్థుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలన్నారు .ఉపాధ్యాయుల సర్దుబాటు విషయాలు మండల స్థాయి,జిల్లాస్థాయి అధికారులు తీసుకునే నిర్ణయమని, ఏమైనా లోపాలు ఉంటే సరిచేసుకునే క్రమంలో మండల,జిల్లా అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె. సంజీవరావు, ఎం.నాగేశ్వరరావు ఉపాధ్యాయ సంఘాలనాయకులు పీఆర్టీయూ, టీటీయూ, టీపీయూఎస్, గిరిజన ఉపాధ్యాయ సంఘం బాధ్యులు ఎన్.రఘువర్ధన్‌రెడ్డి, బి.దామోదరాచారి, సైదయ్య,శ్రీధర్‌రెడ్డి, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల కష్టం వృథా కాలేదు

నవతెలంగాణ-దేవరకొండ



ఆర్టీసీ కార్మికుల కష్టం వృథా పోలేదని,ఆర్టీసీని ప్రభుత్వంలో కలపడం గొప్ప విషయమని దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ అన్నారు.టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్న సందర్భంగా మంగళవారం స్థానిక డిపోలో ఉద్యోగులు, కార్మికులు ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. డిపో మేనేజర్ ఉద్యోగులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు పోషించిన పాత్ర మరువలేదన్నారు.కాస్త ఆలస్యమైనప్పటికీ, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు.ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ మరింత ఆదరణ చూరగొనాలని, మనపై బాధ్యత పెరిగిందని అన్నారు. ఉత్సాహంగా విధులు నిర్వహిస్తూ డిపోను ముందజలో ఉంచాలని కోరారు.ఈసందర్భంగా డిపో ఉద్యోగులు, కార్మికుల తరుపున సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భారతీబాయి, సంస్థ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చిరుమర్తి కి హోంగార్డుల వినతి

నవతెలంగాణ -చిట్యాల టౌన్

నకిరేకల్ నియోజక వర్గంలో పని చేస్తున్న హోంగార్డ్ లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం లోని హెూంగార్డు లందరిని పర్మినెంట్ ఉద్యోగులుగా చేస్తామని శాసనసభ లో హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తమ సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కోరారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం రూ.19వేలు ఇవ్వాలి



•సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి
నవతెలంగాణ - చండూరు

గ్రామపంచాయతీ కార్మికుల కనీసం వేతనం రూ.19వేలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక భవాని ఫంక్షన్ హాల్ లో గ్రామ పంచాయతీ కార్మికుల మునుగోడు నియోజకవర్గం సమావేశం ఏర్పుల యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు . ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆలోపు పిఆర్సి జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనాలు అమలు చేయాలని డిబాండ్ చేశారు. రాష్ట్రంలో కార్మికులకు వెంటనే కనీస వేతనం అమలు చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హెూదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఈ సమ్మెను సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ కల్లుగీత సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జేరిపోతుల ధనంజయ, సీఐటీయూ మండల కన్వీనర్ మోగదాల వెంకటేశం, వరికుప్పల ముత్యాలు, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కార్యదర్శిలు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకరయ్య, పుష్పలత, ఎర్ర అరుణ, నాంపల్లి నరేష్, వట్టిపల్లి హనుమంతు, రెడ్డి మల్ల యాదగిరి, పేరుమండ్ల మంజుల, గాదపాక మరియమ్మ పల్లేటి హరికృష్ణ, ఊరి పక్క లింగయ్య, దోటి సునిత, చారి, తదితరులు పాల్గొన్నారు.



నల్గొండ కలెక్టరేట్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత 27 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలని మంగళవారం గ్రామపంచాయతీ కార్మికులు నల్లగొండ పట్టణంలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఇరిగి ఎల్లేష్ పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి వస్తుందని అందుకే కార్మికులకి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని అన్నారు. ప్రమాదకరంగా ఉన్న మల్టీ పర్పస్ విధానంతో కార్మికులు అనుభవం లేని పనులు చేయడం వల్ల చనిపోతున్నారు. కావున వెంటనే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దున్న అనిల్ కుమార్, పెరిక రాంబాబు, ఉప్పునూతల శ్రీశైలం, నవనీత, సైదమ్మ, రేణుక, ఈశ్వర్, ఎల్లయ్య, బకరం మారయ్య కాశీమల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల టౌన్:చిట్యాల మండలం లో గ్రామపంచాయతీ కార్మికులు చిట్యాల మున్సిపల్ కేంద్రంలోని దుకాణ సముదాయంలో మంగళవారం భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూనల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ సమ్మె చేస్తున్న కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకుండా వారిని తొలగించి, పోటీ కార్మికులను దించి పనిచేయించాలని జిల్లా కలెక్టర్లను ,డిపిఓ లను ఆదేశించి సమ్మె చేసే కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన సమ్మె చేసే కార్మికులు పోటీ కార్మికులను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.. అదేవిధంగా నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చికిలంమెట్ల అశోక్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మహంకాళి బాలమ్మ, మహంకాళి మల్లమ్మ, గణేష్, యాదయ్య,జంగమ్మ,సులోచన,దుర్గమ్మ ,రాములు తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి: మండలకేంద్రంలో జీపీ కార్మికుల సమ్మెకు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సంఘీభావం తెలిపారు.జీపీ కార్మికులతో కలిసి అంబేద్కర్ చౌరస్తా, బస్టాండ్, అంగడిబజార్‌లో నినాదాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, వెంకటయ్య, హరికృష్ణ, యాదగిరి, స్వామి, శంకర్, లక్ష్మణ్, వెంకటయ్య, అరుణ, సైదమ్మ గణేష్, పార్వతమ్మ, ఎల్లయ్య, సులోచన, ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: జీపీ కార్మికులు సమ్మెలో భాగంగా తహసీల్దార్‌వెంకటేశంకు వినతిపత్రం అందజేశారు.గ్రామపంచాయతీ సిబ్బందికి జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ వెంకటయ్య సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పుట్టల భాస్కర్ ఆధ్వర్యంలో భోజనం వసతి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ మండలనాయకులు పాల్వాయి సైదులు,ఎలగపల్లి నర్సయ్య, ఈట మారయ్య,యలమందాచారి,వెంకన్న,ప్రసాద్,శ్రీను,లక్ష్మి, సోములు,సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిగూడ: మర్రిగూడ మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ గ్రామపంచాయతీ కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మె 27వ రోజు చేరుకుంది.ఈ కార్యక్రమంలో వట్టిపల్లి హనుమంతు, ఊరు పక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, ముత్తయ్య, వంపు ముత్తమ్మ వెంకటయ్య, నరసింహ, సునీత, రాములు, మహేష్, నరసింహ, తదితరులు, పాల్గొన్నారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులకు సీఎం సహాయ నిధి అండా



నవతెలంగాణ-దేవరకొండ

ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితుల ప్రాణాలను కాపాడేందుకు సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని శాసన సభ్యులు,బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గంలోని 133మందికి రూ.36.66లక్షల సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్‌రావు, వైస్ఎంపీపీ చింతపల్లి సుభాష్,వైస్‌చైర్మెన్ రెహత్‌అలీ, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, గోసుల అనంతగిరి,అర్వపల్లి నర్సింహ, పొన్నబోయిన సైదులు,ముడావత్ జయప్రకాష్ నారాయణ, బొడ్డుపల్లి కృష్ణ,కుంభం శ్రీశైలంగౌడ్,ముత్యాల రవి,రమావత్ చందు,కుంభం నరేష్,బాదేపల్లి నిరంజన్,పేర్వాల వెంకటయ్య, లక్ష్మణ్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ ఉన్నతాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

హిల్‌కాలనీలోని విజయవిహార్‌లోని సమావేశం మందిరంలో నాగార్జునసాగర్,డిండి లిఫ్ట్ ఇరిగేషన్,ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుల ఉన్నతాధికారులతో కలెక్టర్ ఆర్వీ కర్ణన్ మంగళవారం



సమీక్షా సమావేశం నిర్వహించారు.మూడు ప్రాజెక్టులైన నాగార్జునసాగర్,డిండి లిఫ్ట్ ఇరిగేషన్,ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుల వివరాలను ఇరిగేషన్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి సమస్యలున్నా సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు.అనంతరం ఎన్ఎస్పీ సీఈ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్పీ ఆధీనంలో ఉన్న ఫారెస్ట్,రెవెన్యూ సమస్యలేవైనవున్న వాటిని త్వరగతిన పూర్తి చేస్తామని తెలిపారు.స్పిల్‌వే పనులు మరో పది రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు.అంతకుముందు కలెక్టర్ కర్ణన్ నాగార్జునసాగర్ ప్రధానడ్యామ్,గ్యాలరీని సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పీ ఎస్ఈ నాగేశ్వర్‌రావు, ఈఈ మల్లికార్జున, డీఈలు సుదర్శన్,శ్రీనివాస్,ఏఈలు కృష్ణయ్య,భిక్షం,జేఈఈ సత్యనారాయణ,పెద్దవూర తహసీల్దార్ సైదులుగౌడ్,డీటీ చందు,ఎఫ్‌డీఓ సర్వేశ్వర్,ఎస్ఐ సురేష్,డ్యామ్ ఆర్ఐ భాస్కర్,మూడు ఇరిగేషన్ ప్రాజెక్టుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



6 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవ తెలంగాణ- మునుగోడు

మండలంలోని కొంపల్లి గ్రామ ఎంపీటీసీ మోగదాల సాలయ్య గౌడు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాన్ని కుటుంబానికి అండగా ఉండేందుకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన ఆరు లక్షల చెక్కును మంగళవారం మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సాలయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉండేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతున్నాదన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి , కొంపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపర్తి సురేందర్ , సీనియర్ నాయకులు దోకూరి వేణు , జీడిమడ్ల నరసింహ , ముడుపు మల్లారెడ్డి , విరమళ్ళ కృష్ణయ్య , చింతల శ్రీను , జీడిమడ్ల వెంకటేష్ , మొగుదాల వసంత్ గౌడ్ , వీరమల్ల గోపాల్ తదితరులు ఉన్నారు.


గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయాసంఘాల డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ఆదరణ పోటీ ఉన్న పరీక్ష ముందు గురుకుల పోటీ పరీక్షలు ఉండడం తరవాత జేఎల్ జూనియర్ లెచరర్స్ పరీక్షలు నిర్వహించడం పెద్ద మొత్తం లో నష్టపోయే అవకాశం ఉందన్నారు. గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయలని కోరారు. ఈనెల వ్యవధిలో అనేక పోటీ పరీక్షలు ఉండటం వల్ల పరీక్షకు పరీక్ష మధ్య కాలవ్యవధి తక్కువ ఉండడం వల్ల అభ్యర్థులకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు ప్రధానమైన పోటీ పరీక్షలు గురుకుల పరీక్ష ఆరు రోజుల తర్వాత గ్రూప్ 2 పరీక్ష ఉండడం వల్ల అంతిమంగా పెద్ద నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. గ్రూప్ టు పరీక్షలు రీ షెడ్యూల్ ప్రకటించి పరీక్ష నిర్వహిస్తే అందరికీ అన్ని పరీక్షలు రాసుకునే అవకాశం కలుగుతుందన్నారు. అభ్యర్థులకు న్యాయం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీను,డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బాబునాయక్, ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి జగన్‌నాయక్, శివనాయక్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్ననాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
3
బుధవారం 02 ఆగస్టు 2023



సూర్యాపేట అదనపు ఎస్పీగా నాగేశ్వరరావు

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా అదనపు ఎస్పీగా నాగేశ్వర్‌రావు మంగళ వారం బాధ్యతలు చేపట్టారు.ఈసందర్భంగా మంగళ వారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది సంక్షేమానికి, సమాజంలో శాంతిభద్రతల రక్షణకు కృషి చేయాలని సూచించారు.

జీజేఆర్ కప్ క్రీడల బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలపరిధిలోని గాజులమల్కాపురం గ్రామంలో ఇటీవల నిర్వహించిన జీజేఆర్ కప్ క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు బండి రామకృష్ణారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలు పోటములను సమా నంగా భావించాలన్నారు.క్రీడలతో మానసికోల్లాసం పెంపొందు తుందన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.



మంత్రి జగదీశ్‌రెడ్డిని మళ్లీ గెలిపించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత, సూర్యాపేటను అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తున్న విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ కోరారు.అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక కొత్త బస్టాండు ఫ్లైఓవర్ వద్ద ఉదయం 300 మంది బాటసారులకు అల్పాహారం పంపిణీ చేసి మాట్లాడారు.మంత్రి స్ఫూర్తితో ప్రజలకు తన వంతు సేవ చేయాలనే ఆశయంతో పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.గండూరి రామస్వామి జానకమ్మ, గండూరి సత్యనారాయణ, గండూరి జోనాల జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని 365 రోజుల పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు.43 వేల మంది ఆర్టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ సీఎం కేసీఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షణీయమన్నారు.రూ.60 వేల కోట్ల వ్యయంతో హైదరాబాదులో మెట్రో రైలు విస్తరణ పనులకు అనుమతి ఇచ్చిన సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్,మంత్రి జగదీశ్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలకోట లక్ష్మయ్య రాచకొండ శ్రీనివాస్, బజ్జూరి శ్రీనివాస్, తెరట్‌పల్లి సతీష్, మంచాల శ్రీనివాస్, సంగు నవీన్, చెప్పులపల్లి స్ఫూర్తి, లోడె సతీష్‌కుమార్, సంగిశెట్టి వెంకటేష్,మృదులాకర్, కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల అభ్యర్థుల పోటీ పరీక్షల సమస్యలను పరిష్కరించా

నవతెలంగాణ-సూర్యాపేట

గురుకుల పోటీ పరీక్షల అభ్యర్థులకు ఒకే సెంటర్‌లో పరీక్ష నిర్వహించాలని టీయూడీఎఫ్ జిల్లా కన్వీనర్ జె.నర్సింహారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గురుకుల విద్యాలయాలలో జేఎల్, డీఎల్, టీజీటీ, పీజీటీ, లైబ్రేరియన్ ఉద్యోగ నియామక పరీక్షల కోసం ఆగస్ట్ 1 నుండి 23 వరకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే పరీక్ష విధానంలో ఒకే అభ్యర్థికి మూడు,నాలుగు జిల్లాలలో సెంటర్స్ కేటాయించడం నిరుద్యోగుల్లో గందరగోళం నెలకొందని పేర్కొన్నారు.గురుకుల పోటీ పరీక్షలకు నమోదు చేసుకున్న ప్రతి అభ్యర్థికి హాల్‌టికెట్స్ ఇవ్వాలని తెలిపారు.ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానంతో సుదూర ప్రాంతాలకు వెళ్లలేని గర్భిణులు,వికలాంగులు,పిల్లల తల్లులతో పాటు ఆర్థిక స్తోమతలేని నిరుద్యోగులు ఇబ్బందులు పడుతారని ఆవేదన వ్యక్తంచేశారు.ఎన్నో ఏండ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఈ విధానాలు నష్టం చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు.ఇప్పటికే రాష్ట్రంలో గత రెండు వారాలుగా భారీ వర్షాలు పడి నీటితో అన్ని జిల్లాల్లో పరీక్ష కేంద్రాల్లో దుర్భర స్థితి నెలకొన్నదని తెలిపారు.ఈ సందర్భంలో గురుకుల బోర్డ్ తీసుకున్న నిర్ణయం అభ్యర్థులకు శాపంలా మారుతుందని ఆవేదన వ్యక్తంచేశారు.



క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుంగతుర్తి

క్రీడలతో పాటు క్రీడాకారుల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సంపూర్ణ సహకారం ఉంటుందని తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.మంగళవారం హైదరాబాదులోని తన నివాసంలో ఈనెల 21వ తేదీన నేపాల్ దేశంలో జరిగే కబడ్డీ పోటీలకు జాతీయస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.అంతర్జాతీయ స్థాయికి తన నియోజకవర్గం నుండి ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు.వరల్డ్ కబడ్డీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్ లో జరిగిన అండర్ 19 జాతీయ కబడ్డీ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం జట్టు తరపున మండలపరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొండగడుపుల చందు, భాషబోయిన ప్రవీణ్, రావులపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ సంతోష్ లు ఆడి మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రాన్ని ద్వితీయస్థానంలో నిలపడానికి కృషి చేసినందుకు అభినందించారు. భవిష్యత్‌లో కూడా తన సంపూర్ణ సహకారం క్రీడాకారులకు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంపటి గ్రామ శాఖఅధ్యక్షులు దేశబోయిన హరీష్‌యాదవ్, రచ్చనవీన్, ఇరుగు మురళి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.





పారిశుధ్యపనుల్లో మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ సూచన మేరకు వానకాలం సీజన్ ప్రారంభానికి ముందస్తు చర్యలో భాగంగా రైతు సోదరులు ఇబ్బందులు పడకుండా మార్కెట్‌యార్డులో పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేనిసతీష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



రూ.10 లక్షల చెక్కు అందజేత

నవతెలంగాణ-మఠంపల్లి

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా మండలంలోని గుండ్లపల్లి గ్రామాభివృద్ధి కోసం రూ.10 లక్షలచెక్కును మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ (ప్రెసిడెంట్ (వర్క్స్),యూనిట్ హెడ్ శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ సుదర్శన్‌కు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బ్రహ్మారెడ్డిలకు మంగళవారం అందజేశారు.ఈసందర్భంగా యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ ఎప్పుడూ ముందుంటుందన్నారు.గతేడాది కూడా రూ.10 లక్షలిచ్చామని, ఈ ఏడాది కూడా రూ.10 లక్షలిచ్చామనితెలిపారు.ఈకార్యక్రమంలో పరిశ్రమ జీఎం నాగేశ్వర్‌రావు, అడ్వయిజర్ జగన్నాథరావు, ఏజీఎం శ్రీనివాస్,శ్రీహరి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించండి

• రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

పాలనలో మేటిగా నిలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బ్రాహ్మణోత్తముల ఆశీర్వాదాలు ఉండాలని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆకాంక్షించారు.కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాకే అన్నం పెట్టే రైతులకు...ఆశీర్వదించే అర్చకులకు ఆదరణ పెరిగిందని పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా దీప దూప నైవేద్యం అర్చక సమాఖ్య ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.అటు రైతాంగానికి ఇటు అర్చకులకు గతంలో ప్రస్తుతం ఉన్న ఆదరణలో మార్పులను గమనించాలని కోరారు.2014కు పూర్వం 70 సంవత్సరాలుగా అన్నం పెట్టే రైతు తాను రైతు అని చెప్పుకోవడానికి, అర్చకత్వం చేస్తున్న అని చెప్పుకోవడానికి అర్చకుడు బిడియా పడే రోజుల నుండి తలెత్తుకుని తాము రైతులమని ....అర్చకత్వం చేస్తున్న అర్చకులు తాము అర్చకులమని తలెత్తుకుని చెప్పుకునే స్థాయికి తెలంగాణా సమాజం చేరుకుందన్నారు. వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ నందించడంతో పాటు గృహ,వర్తక,వాణిజ్య, వ్యాపార రంగాలలో పాటు పరిశ్రమలకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలబడిందంటే అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతనే కారణమన్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ అధ్యక్షత వహించగా పోతులపాటి రామలింగేశ్వరశర్మ,శ్రీరంగం గోపికృష్ణమాచార్యులు,హరికిషన్ శర్మ,లక్ష్మీనర్సయ్య, అన్నంబొట్లఫణికుమార్‌శర్మ, ప్రసాద్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.



అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో చోరీ

• పరిశీలించిన ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-అనంతగిరి



అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో చోరీ జరిగిందని ఎస్పీ రాజేంద్రప్రసాద్ వెల్లడించారు.మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో చోరీ జరిగిన ప్రదేశాన్ని పోలీసు సిబ్బంది,టెక్నికల్ టీం సిబ్బందితో కలిసి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చోరీ జరిగిన విధానాన్ని దొంగ వచ్చిన మార్గాలను, లాకర్ రూమ్‌లను పరిశీలించామన్నారు. కళాశాల మేనేజ్మెంట్‌ను ప్రశ్నించి ఎవరిపై అనుమానాలు ఉన్నాయా, లాకర్ వివరాలు ఎవరెవరికి తెలుసనే వివరాలను అడిగి తెలుసుకున్నామన్నారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. సీసీటీవీ ఆధారాలు సేకరించాలని,అన్ని మార్గాలలో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించి అనుమానితులు ఎవరైనా ఉంటే వారిని అదుపులోకి తీసుకోవాలని కోదాడ డీఎస్పీ ప్రకాష్‌ను ఆదేశించారు.చోరీకి పాల్పడ్డ దొంగలను త్వరగా గుర్తిస్తామని, దొంగతనానికి గురైన సొత్తుని రికవరీ చేసి కేసును త్వరగా ఛేదిస్తామన్నారు.ఫింగర్ ప్రింట్స్, డాగ్‌స్క్వాడ్స్, టెక్నికల్ టీమ్స్ చోరీ జరిగిన ప్రదేశాన్ని క్షుణ్నంగా పరిశీలించి ప్రతి ఆధారాన్ని గుర్తించాలని, ఏ ఒక్క చిన్న విషయాన్ని కూడా వదిలిపెట్టొదన్నారు.అనుమానం ఉన్న ప్రతి ఒక్కర్ని విచారించాలని ఆదేశించారు.ఆయన వెంట డీఎస్పీ ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌రాజేశ్, కోదాడ రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి, కోదాడ పట్టణ సీఐ రాము, అనంతగిరి ఎస్సై అనిల్‌రెడ్డి, టెక్నికల్ టీం, సీసీఎస్, డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్స్ సిబ్బంది పాల్గొన్నారు.



కేసు గెలవడం పట్ల రైతు హర్షం

నవతెలంగాణ-మద్దిరాల

మండల కేంద్రానికి చెందిన రైతు జంబారపు అశోక్ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో కేసు గెలిచిన సందర్భంగా నల్లగొండ డీసీఐసీ కన్వీనర్ చింతమళ్ళ గురువయ్య, సూర్యాపేట డిస్టిక్ టు కన్స్యూమర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చోల్లేటి రమణ హర్షం వ్యక్తం చేశారు.జంబారపు అశోక్ తన వ్యవసాయ భూమిలో యాసంగి సమయంలో ఎకరా విస్తీర్ణంలో వేరుశనగ పంట సాగు చేశారు.వేరుశనగ చేను కలుపు నివారణ కోసం మద్దిరాల ఎక్స్‌రోడ్డులో గల అన్నదాత ఫెర్టిలైజర్స్ అండ్, ఫెస్టిసైడ్స్ దుకాణంలో కలుపుమందు సింజెంట్ ఆఫ్ లూస్‌పెక్స్ కొనుగోలు చేయగా పనిచేయని కారణంగా పంట దిగుబడి తగ్గి కలుపు కూలీలను పెట్టి తీసినందుకుగాను రూ.95,350 నష్టపోయిన బాధిత రైతు సూర్యాపేట డిస్టిక్ కన్స్యూమర్ ఆర్గనైజేషన్ అసోసియేషన్ సూచన మేరకు జిల్లా కమిషన్‌లో కేసు వేసి ఏడు నెలల తర్వాత త్రిసభ్య ధర్మాసనం రైతుకు నష్టపరిహారంగా రూ.56,350 అన్నదాత ఫెర్టిలైజర్స్ పెటిసైడ్స్ యజమాని, సిన్ జెంట కంపెనీ, రేఖ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూటర్, ముగ్గురు కలిసి అందించాలని తీర్పునిచ్చారు.ఈ తీర్పు పట్ల బాధిత రైతు హర్షం వ్యక్తం చేశారు.

ఆరోగ్యవంతులుగా చేయడమే ఆరోగ్యమహిళా లక్ష్యం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మహిళలు ఆరోగ్యవంతులుగా చేయడమే ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమం లక్ష్యమని జిల్లా మలేరియా అధికారి డా.వి.సాహితీ అన్నారు.నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రతి మంగళవారం కొనసాగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సందర్శించి, పలువురికి వైద్యసేవలందించారు.అనంతరం 35 మంది మహిళలకు రక్తనమూనాలను సేకరించి, వైద్యపరీక్షలు చేసి, ఇతర పరీక్షల కోసం 16మంది మహిళల రక్త నమూనాలను సూర్యాపేటలో టీహబ్‌కు పంపినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డి.సౌమ్య, సీతామహాలక్ష్మి, సూపర్‌వైజరు జయమ్మ, వైద్య సిబ్బంది స్వాతి, సునీత, జగదీశ్వర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నివాసాలమధ్య గోవుమాంసం విక్రయించొద్దని వినతి



నవతెలంగాణ-కోదాడరూరల్

నివాసాల మధ్య గోవు మాంసం విక్రయాలు జరగకుండా చూడాలని పట్టణంలోని 33వ వార్డు కౌన్సిలర్ ఖదీర్‌పాషా ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 33 వ వార్డులో మున్సిపాలిటీకి చెందిన శిథిలావస్థ భవనంలో గతంలో గోవు మాంసం విక్రయించేవారన్నారు.ఇటీవల దాన్ని కూల్చివేయడంతో గోవు మాంసం విక్రయించే వ్యాపారులు ప్రజలు నివసించే నివాసాల మధ్య సొంత ఇండ్లతో పాటు అద్దెకు తీసుకొని గోవు మాంసంవిక్రయాలు జరుపుతుండడంతో జంతు కళేబరాలు, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గోవు మాంసం విక్రయదారులకు ప్రత్యామ్నాయంగా మరొక చోట వ్యాపారం నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సమస్యను వెంటనే పరిష్కరించాలంటూ పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వార్డు ప్రజలతో కలిసి అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో షేక్ అబ్బు, జాబిన్, యూసుఫ్, సైదులు, జానీ, ఆఫ్గర్‌ఆలీ,శంకర్, సైదులు,రఫీ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ శ్రవణ్‌కుమార్‌ను కలిసిన చివ్వెంల పీఏసీఎస్ చైర్మెన్

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన బీఆర్ఎస్ హైదరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంతో ఆయన్ను చివ్వెంల పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సుధీర్‌రావు మాట్లాడుతూ తన చిన్ననాటి స్నేహితునికి సీఎం కేసీఆర్ ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఏర్పాటుకు సుదీర్ఘకాలం అలుపెరుగని పోరాటం చేసిన శ్రవణ్‌కుమార్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడంతో ఉద్యమకారులకు తగిన గుర్తింపు లభించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేంద్రం నియమించిన శ్రీ కృష్ణ కమిటీకి బీఆర్ఎస్ తరపున చారిత్రక నివేదిక అందించిన వారిలో ముఖ్యులుగా ఉన్నారని చెప్పారు.రాష్ట్రంలో బీసీ వర్గాల సమస్యలపై బలమైన గొంతుకగా నిలిచి వినిపించారని కొనియాడారు.

కాసం కృష్ణమూర్తి జీవితం నేటి తరానికి ఆదర్శం

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఉక్కుమనిషి, వ్యవసాయ కార్మికుల ఉద్యమ నేత కృష్ణమూర్తి గారి జీవితం నేటి తరానికి ఆదర్శమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు.మంగళవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవనంలో జరిగిన కృష్ణమూర్తి 17వ వర్ధంతిలో ఆయన మాట్లాడారు.నాడు జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖమైన పాత్ర పోషించి దళ కమాండర్‌గా పనిచేసి క్యాంపుపైన దాడులు చేసి ఆయుధాలు సేకరించి నైజాం సర్కార్ను గడగడ లాడించిన గొప్ప పోరాట యోధులు కృష్ణమూర్తి అని కొనియాడారు. నాడు తెలంగాణలో జరిగిన వెట్టికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కృష్ణమూర్తి ప్రముఖమైన పాత్ర పోషించారని గుర్తు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూములను భూస్వాములు, పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ బ్రోకర్లు అప్పనంగా ఆక్రమించుకుని అనుభవిస్తున్నారని విమర్శించారు.రాసున్న కాలంలో భూ పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు,డీవైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి జిల్లేపల్లినర్సింహారావు,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు,నాయకులు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ ఎంపీ బాబురావుపై ఫిర్యాదు

నవతెలంగాణ-పాలకవీడు

ఆదిలాబాద్ ఎంపీ సోయంబాబురావు పై గిరిజనులు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈసందర్భంగా గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి మధునాయక్ మాట్లాడారు.లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగపరంగా, వచ్చిన ఎంపీ హోదాలో ఉండి, చట్టాన్ని అగౌరవపరిచి అవమానం చేస్తున్నారని విమర్శించారు.అన్నదమ్ముల్లాగా కలిసి ఉండే గిరిజనులను తన రాజకీయ స్వలాభం కోసం కులాల మధ్య చిచ్చుపెడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణను మరో మణిపూర్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్న ఆదిలాబాద్ ఎంపీపై చర్యలు తీసుకోవాలని కోరారు.బీజేపీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హనుమాన్‌నాయక్, ఆర్‌పీనాయక్, శివానాయక్, బాలాజీనాయక్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణానికి చెందిన షేక్ రిజ్వాన్ ఈనెల 9 నుండి 13 వరకు హైదరాబాద్‌లో జరిగే అండర్ 19 రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యారు. మంగళ వారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రిజ్వాన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ గోపాలస్వామి వర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినంది ంచారు.జులై 30న సూర్యాపేటలో జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి చెస్‌పోటీల్లో అండర్ 19 బాలుర విభాగంలో షేక్.రిజ్వాన్ విజేతగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ సలీం, శేఖర్,పుల్లారావు పాల్గొన్నారు.





కోదాడలో...

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

జీపీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ డిమాండ్ చేశారు.మంగళవారం జీపీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె కొనసాగింది.సమ్మెలో భాగంగా పొర్లుదండాలు పెట్టి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు పూనపాటి ముత్తయ్య, ఉపాధ్యక్షులు రామారావు, కరీం, లింగయ్య, కొండలు, బాబు, బోడ సైదులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ :ప్రభుత్వం స్పందించే వరకు దీక్ష విరమించేది లేదని జీపీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు ధనియకుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష 27 రోజులకు చేరుకుంది.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు రణపంగ వెంకన్న, కార్యదర్శి నకిరేకంటి నర్సయ్య, కార్మికులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో...



పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని చివ్వెంల గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కో ఆర్డినేటర్ వేముల నరేష్ బృందంచే పరిసరాల పరిశుభ్రత పై పాటల రూపంలో మంగళవారం అవగాహన కల్పించారు.వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టాలని, మనఇంటితో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తడి,పొడి చెత్తను వేరు చేసి గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లో వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు గంట భిక్షపతి, వేముల నరేష్, మాగిశంకర్, ఈర్ల సాయి, చిప్పల పల్లి సుధాకర్, పల్స నిర్మల, నెమ్మాది స్రవంతి, సిరిపంగి రాధ, ప్రియదర్శిని, ఇందిర, గ్రామప్రజలు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ప్రభుత్వం ఆర్టీసీని విలీనం చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాయపూడి వెంకటనారాయణ ఆధ్వర్యంలో పాలాభిషేకం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను విలీనం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - వలిగొండ రూరల్

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకులు జువ్వగాని మధు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి భువనగిరి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి బాధితున్ని పరామర్శించారు. మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో బాధితునికి రూ.10 వేల బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సిరికొండ జహంగీర్,జువ్వగాని సుమన్,జోర్కా సంజీవ, రాచురి గణేష్,మహ్మద్ వలి తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టిన అధికారులు

•నవతెలంగాణ ఎఫెక్ట్



సంస్థాన్ నారాయణపురం: లీక్ అవుతున్న కృష్ణ వాటర్ పట్టించుకోని అధికారులు అనే శీర్షికతో నవ తెలంగాణలో ప్రచురితమైన వార్త కణానికి అధికారులు స్పందించారు.మండల కేంద్రంలోని ప్రాచీన ఉమామహేశ్వర స్వామి దేవాలయం,పెట్రోల్ బంకుల వద్ద లీక్ అవుతున్న కృష్ణ వాటర్ పైప్ లైన్ లను తొలగించి నూతన పైప్ లైన్ లో నిర్మించారు. నవ తెలంగాణ వార్త కథనానికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ప్రముఖ న్యాయవాది ఎండి.ఇస్మాయిల్ గుండెపోటుతో మృతి



• సంతాపం ప్రకటించిన ఐలు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ

నవతెలంగాణ- భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన సీపీఐ(ఎం) నాయకులు, ప్రముఖ న్యాయవాది , ఎండి ఇస్మాయిల్ సోమవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మాత్తుగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఇస్మాయిల్ సేవలు మరువలేం

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, సీపీఐ(ఎం)కు ఎండిఇస్మాయిల్ చేసిన సేవలు మరువలేమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆయన భౌతిక కాయంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో ఇస్మాయిల్ తనవంతు పాత్ర పోషించారన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు న్యాయవాదిగా ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి అని కొనియాడారు ఆయన



మృతి పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, సీనియర్ నాయకులు సంగు నరేందర్, గద్దె నరసింహ, ఉదయగిరి మధు మోహన్, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, దయ్యాల నరసింహ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం, ఆ పార్టీ పట్టణ కార్యదర్శి, మాయ కృష్ణ, వై ఎల్ ఎం ఎస్ బ్యాంక్ వైస్ చైర్మన్ కొలుపుల వివేకానంద, టి డబ్ల్యూ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి ముత్యాల జలంధర్ పాల్గొన్నారు.



ఐలూ ఘన నివాళి

భువనగిరి బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి ఇస్మాయిల్ గుండెపోటుతో మృతిచెందాడు. భువనగిరి జిల్లా కోర్టులో రెసిడెన్షియల్ రెఫరెన్షియల్ మీటింగ్ నిర్వహించి ఇస్మాయిల్‌కు సంతాపం ప్రకటించారు. బార్ హాల్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభలో బార్ ప్రెసిడెంట్ నాగారం అంజయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఐటూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కొల్లి సత్యనారాయణ, పార్థసారథి పాల్గొని మాట్లాడుతూ ఇస్మాయిల్ మరణం కుటుంబానికె కాకుండా న్యాయవాదులు అందరికీ తను తీరని లోటన్నారు. ముఖ్యంగా న్యాయవాదుల రక్షణ కోసం న్యాయవాదులపై జరుగుతున్న దాడులు రక్షణ చట్టం కావాలని అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి మారుతీ దేవి , మురళి మనోహర్, దశరథ రామయ్య, నాగేశ్వరరావు, బార్ రూమ్ లో జరిగిన సంతాప సభలో ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది కొత్త బుచ్చిరెడ్డి వంచ దామోదర్ రెడ్డి, గోరుపల్లి శ్రీనివాస్ రెడ్డి,విజయభాస్కర్ రెడ్డి బాబూరావు, పైల లింగారెడ్డి బొబ్బల కేశవరెడ్డి,ఆలేరు బార్ ప్రెసిడెంట్ రావుల రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ ,ఎంఏ రహీం, బార్ వైస్ ప్రెసిడెంట్ కుక్కదుగు సోమయ్య, కార్యదర్శి చింతల రాజశేఖర్ రెడ్డి, కె మల్లేష్, సాంస్కృతిక కార్యదర్శి బోల్లేపెల్లి కుమార్, సీనియర్ ఐలు జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్, గొలనుకొండ లింగయ్య ,బొడ్డు కిషన్, నరసింహ యాదవ్, మల్లేశ్వర్, సిద్ది రాములు,రేణుక ,రజిని,కల్వకుంట్ల జయ, పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

ఇస్మాయిల్ మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. రాష్ట్ర నలుమూలల నుండి ఇస్మాయిల్ కాడ చూపు కోసం ఐలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ శ్రీనివాసరావు వనజ శైలజ శ్రీ రామచంద్ర రెడ్డి వేణుగోపాల్ అనంతుల శంకరయ్య మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య పాల్గొన్నారు.

ఉద్యమ సహచరుని కోల్పోవడం బాధాకరం.

ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో తనతో కలిసి పని చేసిన న్యాయవాది ఎండి ఇస్మాయిల్ ను కోల్పోవడం బాధాకరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు.ఇస్మాయిల్ మృతి పట్ల సంతాపం ప్రకటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఇంటర్మీడియట్ తో పాటు, ఎస్ ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో మిలిటెంట్ పోరాటాలు చేశారన్నారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శిగా తను పనిచేసినప్పుడు అతను ఉపాధ్యక్షులుగా పనిచేసి విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేశారన్నారు. డివైఎఫ్ఐ లో కలిసి పనిచేసిన అనుభవాలను ప్రస్తావించారు. విప్లవ ఉద్యమంలో పాల్గొనడం కాకుండా సుదీర్ఘంగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ పేద ప్రజలకు అండగా నిలబడ్డ వ్యక్తి ఇస్మాయిల్ అన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రజల పక్షాన నిలబడి తుది శ్వాస వరకు సిపిఎం లోనే కొనసాగడం జరిగిందని తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు.

ఆలేరురూరల్ : భువనగిరి పట్టణ , సీపీఐ(ఎం) నాయకులు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండి ఇస్మాయిల్ మంగళవారం గుండెపోటుతో మరణించగా వారి అకాల మరణం ఉద్యమానికి తీరని లోటు అని వ్యవసాయ కార్మిక సంఘం ఆలేరు మండల అధ్యక్ష కార్యదర్శులు జూకంటి పౌలు బొమ్మ కంటి లక్ష్మీనారాయణ అన్నారు. ఈ సందర్భంగా వారి వృత్తికి సంతాపాన్ని ప్రకటిస్తూ జోహార్లు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిట్ట శంకరయ్య ,బండ శ్రీనివాస్, కేతావత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్: సీనియర్ న్యాయవాది, భువనగిరి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ఐలు రాష్ట్ర సహాయకార్యదర్శి ఎమ్‌డి.ఇస్మాయిల్ సోమవారం రాత్రి గుండెపోటుతో మరణించాడు. మంగళవారం పట్టణకేంద్రంలోని చౌటుప్పల్ కోర్టులో బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎమ్‌డి.ఇస్మాయిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తాడూరి పరమేశ్, జాయింట్ సెక్రటరీ జెల్ల రమేశ్, ట్రెజరర్ పడమటి మహిపాల్‌రెడ్డి, లైబ్రేరియన్ జక్కర్తి శేఖర్, మహిళా ప్రతినిధులు అల్లి స్వాతి, ఎన్.జ్యోతి, సీనియర్ న్యాయవాదులు, బాల్యం వెంకటాచలం, ముత్యాల సత్తిరెడ్డి, రాధాకృష్ణ, తడక మోహన్, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, రాపోలు వేణు, బడుగు శ్రీకాంత్, మక్తాల నర్సింహ, పిట్టల బిక్షమయ్య, ఎమ్‌డి.ఖయ్యూమ్, గంగదేవి రవీందర్ పాల్గొన్నారు.



మతోన్మాదం ముసుగులో యువతను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

•బండారు రవికుమార్ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు

నవతెలంగాణ - భువనగిరి

మతోన్మాదం ముసుగులో దేశంలో ఉన్న యువతను బీజేపీ ప్రభుత్వం మోసం చేస్తుందని సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో చేగువేరా యంగ్ క్యాడర్ స్టడీ సర్కిల్ లో మోడరేటర్ గా వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యువత, ఉపాధి, విద్య వైద్యం మరిచిపోయి మతం పేరుతో అల్లర్లు సృష్టిస్తున్నారని తెలిపారు. నిరుద్యోగం,ఉపాధి మీద చర్చ జరగకుండా ప్రజలను మోసం చేసే చట్టాలను పార్లమెంట్ లో అమలు చేస్తున్నారన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో రోజు రోజుకు దాడులు, హత్యలు,హత్యాచారాలు, జరుగుతున్నాయని తెలిపారు. విద్యా వైద్యం నిరుగార్చుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి మైనార్టీ మతోన్మాదం అయిన మెజార్టీ మతోన్మాదం అయిన రెండు ప్రమాదమే అని వారు అన్నారు. మతోన్మాదం ముసుగులో యువత కొట్టుకుపోవద్దు అని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు జిల్లా ఎడ్యుకేషన్ కమిటి కన్వీనర్ మాటూరి బాలరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ ఎఫ్ ఐ మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేష్ వనం రాజు, పి ఎన్ ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బోడ భాగ్య, నాయకులు ఉప్పలపల్లి బాలక్రిష్ణ, ఈర్ల రాహుల్, చెన్న రాజేష్, బోనగిరి గణేష్, మంచాల మధు, దుబ్బాక జగన్, వట్టిపల్లి శివ, మంద కిరణ్, రామసాని అనిల్, గంగాదేవి సాయినాథ్, తూటి వెంకటేష్, జలందర్, శివ పాల్గొన్నారు.



సీఐటీయూలో శ్రీ కనకదుర్గ మార్బుల్, టైల్స్, గ్రానైట్స్ వర్కర్స్ చేరిక

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని శ్రీ కనకదుర్గ మార్బుల్ టైల్స్ గ్రానైట్ కార్మికులు సీఐటీయూ అనుబంధ సంఘంలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ మాట్లాడుతూ కార్మికులు చైతన్యంతో ఐక్యంగా నిలబడి తమ హక్కులు సాధించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రభుత్వాలు కార్మికులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇన్సూరెన్స్ లు వంటి వాటిపై అవగాహన పెంచుకొని వాటి ప్రయోజనాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షుడు అంబాల మహేందర్, ఉపాధ్యక్షుడు మైల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం శివ, కోశాధికారి జాల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి పి కనకయ్య ,గౌరవ సభ్యులు జూకంటి శ్రీనివాస్, జన్నే కృష్ణ , రేగు బాలరాజు, కె నగేష్ ,పి సురేష్, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మన్నె భీమారెడ్డి వర్ధంతి

చౌటుప్పల్: సంస్థాన్‌నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మన్నె భీమారెడ్డి 6వ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భీమారెడ్డి మనుమళ్ల జిట్టా మధుసూదన్‌రెడ్డి, మహేశ్‌రెడ్డిలు చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.



వికలాంగుల మహాధర్నాలో ...బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

వికలాంగుల పెన్షన్ రూ.6000పెంచాలని నిరసిస్తూ వికలాంగుల పోరాటం సమితి ఆధ్వర్యంలో మంగళవారం యాదగిరిగుట్ట ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా మహాధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఏ ఒక్క పౌరుడు బాగుపడలేదని , కేవలం కేసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిదన్నారు. వికలాంగుల సంరక్షణపై ప్రభుత్వానికి పట్టింపు లేదని, గత నాలుగు నెలల క్రితం వికలాంగులకు 1000పెన్షన్ పెంచామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం అది నేటికి కుడా అమలు చేయలేదని మండిపడ్డారు. అదే విధంగా వికలాంగుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, టౌన్ అధ్యక్షుడు బిక్షపతి, భరత్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో తహసీల్దార్ల బదిలీలు

భువనగిరిరూరల్ : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖాలలో బదిలీలు అవుతున్నాయి. ఇందులో భాగంగానే రాష్ట్ర ఎన్నికల అధికారి నవిన్ మిట్టల్ రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్లును బదిలీ చేస్తు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాకు 11 మంది తహసీల్దార్లు నూతనంగా వచ్చారు. ఎన్నికల నిబంధలన ప్రకారం ఎన్నికల సమయంలో అధికారులు సోంత జిల్లాలో ఉండకుడదు ఇందులో భాగంగానే వారి సోంత జిల్లా నుంచి ఇంతర జిల్లాకు బదిలీ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు ఉత్తర్వులు పేర్కొన్న అధికారులను వెంటనే రిలీవ్ చేయాలని బదిలీపై వచ్చిన తహసీల్దార్ పోస్టింగ్ ఇవ్వాలని ఉత్తర్వులు పేర్కొన్నారు. జిల్లాకు వచ్చిన వారు నల్లగొండ జిల్లానుంచి పి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్, కిరణ్మల్, లాల్‌బాహుదూర్, జి జి దేశ్య, సూర్యపేట జిల్లా నుంచి శేఖగిరిరావు, రాంప్రసాద్, నగర్‌కర్నల్ నుంచి ఎం క్రిష్ణ, ఎస్ అంజిరెడ్డి, కిష్టయ్య, పి శ్రీనివాస్‌రావు, వనపర్తి జిల్లా నుంచి శాంతిలాల్‌లు యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చారు. జిల్లా నుంచిబదిలీః జిల్లాలో పని చేస్తున్న వై అశోక్‌రెడ్డి రంగారెడ్డి, ఎం జయమ్మ, పి పద్మసుందరిలు హైదరాబాద్ జిల్లాకు జి దశరథ, జి జ్యోతి , నల్లగొండ జిల్లాకు డి గణేష్, వికారబాద్‌కు, పి.జ్యోతి, షేఖ్‌అహ్మద్, వి భ్రమయ్య, పి శ్యాంసుందర్‌రెడ్డి సూర్యపేట జిల్లాకు బదిలీ చేశారు.

కృష్ణమూర్తి ఆశయాలను సాధిస్తాం



నవతెలంగాణ- రామన్నపేట

వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు చతెలంగాణ సాయుధ పోరాట యోధులు కాచం కృష్ణమూర్తి ఆశయ సాధనకు కృషి చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాచం కృష్ణమూర్తి జగన్నాథం స్మారక భవనంలో కాచం కృష్ణమూర్తి పదిహేడవ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా వీరోచిత ఉద్యమం చేసి ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుడు కాచం కృష్ణమూర్తి అని వారన్నారు. రామన్నపేట ప్రాంతంలో సిపిఐ ఎం పార్టీ ఉద్యమాన్ని నిర్మించడంలో కీలక భూమికను ఆయన పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల నాయకులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గొరిగె సోములు, మేడబోయిన శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, ఎర్ర రవిందర్, కాటమయ్య, వెంకట్ రెడ్డి, కూనూరు గణేష్, రాసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కే.కృష్ణమూర్తి ఆశయాలు కొనసాగిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుంటోజు శ్రీనివాసచారి, పిట్ట రాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కృష్ణమూర్తి 17వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ కృష్ణమూర్తి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నారాయణపూర్, మంచాల, ఇబరహీంపట్నం ప్రాంతంలో అనేకభూపోరాటాలు నిర్వహించినట్లు గుర్తు చేశారు.పేదప్రజలకు భూమిని పంచిన చరిత్ర ఆయనకు ఉందన్నారు. నేటికీ అనేకమంది పేద ప్రజలు భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. ఈనాటి ప్రభుత్వాలు గతంలో ఇచ్చిన పేదప్రజల పట్టా భూములకు పట్టాలను రద్దు చేసి భూస్వాములకు,పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చారన్నారు. ప్రభుత్వం పేదప్రజలపై ప్రేమ ఉంటే రద్దు చేసిన పట్టాలను తిరిగి పేదలకు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రాచకొండకృష్ణ, కర్తాల బిక్షం,బద్దంనర్సిరెడ్డి, బొడ్డుపల్లిలాలయ్య,తది తరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని గుండ్ల గూడ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి 17 వర్ధంతి మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు జూకంటి పౌలు బొమ్మ కంటి లక్ష్మీనారాయణ ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బండ శ్రీనివాస్, లక్ష్మి ,బాలరాజు, విజయ అనితలు పాల్గొన్నారు.

27వ రోజుకు చేరిన సమ్మె



నవతెలంగాణ-చౌటుప్పల్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ పట్టణకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె మంగళవారం 27వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విధానాలపై నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా మాట్లాడారు. 27 రోజులుగా సమ్మె నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి, సమ్మెను విరమింపచేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మాంద్ర శ్రీను, గుడ్డేటి పాపయ్య, ఉబ్బు మారమ్మ, సంతోష, బిక్షపతి, జయమ్మ, పద్మ పాల్గొన్నారు.

మోటకొండూర్ : గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 27వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు మండల సెంటర్లో షాప్ టు షాపు తిరిగి బిక్షటన చేసి నిరసన వ్యక్తం చేశారు.కనీస



వేతనమివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ కన్వీనర్ గోసంగి పరమేష్, భోగారం వీరస్వామి, గంధముల నరసింహ, ఆడెపు ఇస్తారు, మిర్యాల యాదయ్య ,కృపాకర్ ,రవి, పల్లె మనమ్మ ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విజృంభిస్తున్న ఐ ఫ్లూ లేదా కండ్లకలక

నవతెలంగాణ - భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లాలో వాతావరణ పరిస్థితుల్లో ఆకస్మాత్తుగా మార్పులు రావడంతో ప్రజలకు ఐఫ్లూ, కండ్ల కలక వ్యాధి ప్రబలి ఇబ్బందులు పడుతున్నారు. భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట, బీబీనగర్ తోపాటు పట్టణ ప్రాంతాల్లో విద్యార్థుల హాస్టల్లో ఈ వ్యాధి అధికంగా ప్రబలినట్టు సమాచారం. ఐఫ్లూ సోకిన వారి కనులు ఎరుపు లేదా గులాబీ రంగులోకి మారుతున్నాయి. కండ్లు గులాబీ రంగులోకి మారడం వల్ల పింక్ ఐ అని అంటారు. కళ్ళల్లో మంట, కంటి నుండి నీరు కారడం, నిద్రలేచేసరికి రెప్పలు అతుక్కోవడం, కండ్లల్లో పూసి ఏర్పడమంటే లక్షణాలు ఉన్నట్లే. జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో హాస్టల్లో ప్రత్యేకమైన కళ్ల కలక వ్యాధి నివారణకు చికిత్సలు చేస్తున్నారు. కండ్ల కలక వ్యాధి అత్యధికంగా సోకుతున్న సందర్భంగా భువనగిరి పట్టణానికి చెందిన అమర్నాథ్ కంటి వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ అమర్ నాథ్ తో నవ తెలంగాణతో మాట్లాడారు.

అసలు కండ్ల కలకలు ఎందుకు వస్తాయి?

ఇది ఒక రకమైన ఇన్‌ఫెక్షన్. ఒక్కోసారి జలుబుకు కారణమైన వైరస్ వల్ల కూడా కండ్ల కలకలు వస్తుంటాయి. వైరస్, బ్యాక్టీరియా, అలర్జీల వల్ల కళ్ల కలకలు వస్తుంటాయని అమెరికాలోని 'సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్(సీడీసీ) చెప్తోంది.ఒక్కోసారి కంట్లో ఏవైనా రసాయనాలు పడినా, గాలి కాలుష్యం వల్ల, ఫంగస్ వల్ల, కొన్ని రకాల పరాన్నజీవుల వల్ల కలకలు వస్తాయని సీడీసీ చెప్తోంది.

నివారణ మార్గాలు.?

అలెర్జీ కండ్లకలక చికిత్సకు ముందు, అలెర్జీని పూర్తిగా నయం చేయడం సాధ్యం కాదని అర్థం చేసుకోవడం అత్యావసరం, అయితే అలెర్జీ లక్షణాలను మందుల సహాయంతో అణచివేయవచ్చు. దురద వల్ల కండ్లను రుద్దడం వల్ల కళ్లకు అలెర్జీ కంటే ఎక్కువ ఇబ్బంది కలుగుతుంది, కాబట్టి కళ్లను తీవ్రంగా రుద్దడం మానుకోవాలి. ఏదైనా కంటి చుక్కలు దాని దుష్ప్రభావాలను నివారించడానికి నేత్ర వైద్యుడి అభిప్రాయం లేకుండా ప్రారంభించకూడదు. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కండ్లకు వాటిని తగలనీయవద్దు.బయటకు వెళ్లేటప్పుడు సన్ గ్లాసెస్ ఉపయోగించడం, కోల్డ్ కంప్రెషన్ అలర్జీ లక్షణాలను తగ్గిస్తుంది. టవల్స్ బెడ్ షీట్స్ ఐ గ్లాస్సెస్ వ్యక్తిగతంగా మాత్రమే ఉపయోగించుకోవాలి ఇతరులు వాడకూడదు .కండ్ల కలక వచ్చిన వాళ్ళు జన సమూహం వద్దకు తగ్గేవరకు వెళ్లకుండా ఉంటే ఆరోగ్యకరం.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

చౌటుప్పల్ రూరల్: మండలంలోని తూప్రాన్ పేట గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులు పగడాల నరసింహ, ఏనుగు పుల్లారెడ్డి, ముద్దం అండాలు చిలుక సునందలకు 1,50,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్ గౌడ్,తూప్రాన్ పేట సర్పంచి చక్రం జంగయ్య, మాజీ సర్పంచి అల్మాస్ పేట కిష్టయ్య ఉపసర్పంచి బాలమణి మాధవరెడ్డి, వార్డ్ సభ్యులు లింగస్వామి యాదవ్, గంధం నాగమణిసతీష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ- భువనగిరిరూరల్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్‌లో మందుల కుల సంఘం జిల్లా అధ్యక్షులు పి.నరహరి,జిల్లా ఉపాధ్యక్షులు సామియల్, స్టేట్ ట్రెసరర్ వి.కుమార్, టేకులసోమారం



గ్రామ అధ్యక్షులు గంగదార్, వలిగోండ గ్రామ అధ్యక్షులు ఏసుపాదం బీఆరెస్ పార్టీలో చేరారు. త్వరలో 600 మందితో చేరికలు వుంటాయని తెలిపారు. భువనగిరి మండలం నూరెపల్లి తండ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఅంజయ్య నాయక్, లక్ష్మణ్,ధశ్మి,జంపల్లి గ్రామం రామారవు,కోమురవ్వ బీఆరెస్ పార్టీలో చేరారు. భువనగిరి మండలం నామత్ పల్లి గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి ఎండీ షరీఫ్,కమ్మలపల్లి పెద్ద జంగయ్య, బబ్బురి వెంకటేష్, కమ్మలపల్లి చిన్న జంగయ్య , భువనగిరి పట్టణ టీడీపీ ప్రచార కార్యదర్శి కొల్లా విశ్వనాథ్ గారు బీఆరెస్ పార్టీలో చేరారు. భువనగిరి మండలం వడపర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు మండల సహాయక కార్యదర్శి దనకోటి,బాలస్వామి యూత్ అధ్యక్షులు,పరిగె కిషన్ బూత్ అధ్యక్షులు,బాబు,బాల్ రాజు,సత్యనారాయణ,రవి,ప్రసాద్,సురేష్ చేరారు.

రేషన్ డీలర్ల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రేషన్ డిలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించాలని, సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని, కొరుతు మంగళవారం తెలంగాణ సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ని, హైదరాబాదులోని ఆయన నివాసం వద్ద ,ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఎలుగల రాజయ్య కలిసి వినతి పత్రం అందజేశారు.రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించడం కోసం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడాలని కోరారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు నెలకు 25 రోజులు పని చేయాల్సి వస్తుందనీ, వారికి గౌరవ వేతనం నిర్ణయించాలని కమిషన్ బేస్ మీద కాకుండా కనీస గౌరవ వేతనం గ్రామీణ ప్రాంతాల్లో 30000, పట్టణ ప్రాంతాలు 40,000 నగర ప్రాంతాల్లో 50 వేల రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించే విధంగా అసెంబ్లీ సమావేశాల్లో రేషన్ డీలర్ల సమస్యలపై మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు.

వరదల సందర్భంగా గవర్నర్‌ను రమ్మన్నడం కాంగ్రెస్ దివాళాకోరు తనం

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో వరదలను ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలు రాజకీయం చేస్తున్నాయని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు.వరదలపై గవర్నర్‌ను కలిసిన కాంగ్రెస్, కేంద్రం నుండి పరిహారం ఇప్పించకుండా రాజకీయం చేస్తున్న బీజేపీల వ్యవహారంపై మంగళవారం సూర్యాపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు.బీజేపీ నాయకురాలిగా వ్యవహరిస్తున్న గవర్నర్‌ను వరదల పరిస్థితిపై పరిశీలించామని అడగడం కాంగ్రెస్ పార్టీ దివాలాకోరుతనానికి నిదర్శనమన్నారు.కాంగ్రెస్ గవర్నర్‌ను కలవడం బీజేపీకి తోక పార్టీ అనేది నిజమనేలా ఉందన్నారు.కాంగ్రెస్‌కు మోడీపై ఉన్న నమ్మకం కేసీఆర్‌పై లేకుండాపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బీజేపీకి ప్రత్యామ్నాయ పార్టీ అయితే మోడీ పెట్టిన గవర్నర్‌ను కలవడంలో అంతరార్థం ఏంటని ప్రశ్నించారు.మూడుసార్లు కేంద్ర బృందాలు వరదల నష్టంపై పర్యటించి ఒక్క పైసా నష్టపరిహారం ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ ప్రశ్నించకుండా బీజేపీ ఏజెంట్‌లో వ్యవహరిస్తుండడం దారుణమన్నారు.

రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-చివ్వెంల

పేదల సంక్షేమం కోసం, ప్రభుత్వ పథకాలకు అర్హుల గుర్తింపు కోసం ప్రభుత్వం రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకుంటుంది.అలాంటి ఎంతో ప్రాధాన్యత ఉన్న రేషన్ కార్డుల మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. దీనిమూలంగా పేదలు అనేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు.దీంతో పేదలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఏ సంక్షేమ పథకానికైనా అర్హత ఉండాలంటే రేషన్‌కార్డు తప్పనిసరి.నేటికీ జిల్లావ్యాప్తంగా వేలాదిమందిరేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకొచ్చి 9 ఏండ్లవుతున్నా ఏ ఒక్క కుటుంబానికి రేషన్‌కార్డులు ఇవ్వలేదు.ప్రతిఏడాది కుటుంబాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ దానికి అనుగుణంగా రేషన్ కార్డుల సంఖ్య మాత్రం పెరగడం లేదు.పేదలు రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులను చేసుకోవడం తప్ప చేసేది ఏమీ లేక అయ్యో రామ అంటూ కాలమెళ్లదీస్తున్నారు. ఈ 9 ఏండ్లకాలంలో జిల్లా వ్యాప్తంగా అనేకమంది నూతనంగా వివాహం చేసుకున్నవారు.పెండ్లి తర్వాత ఉమ్మడి కుటుంబం నుండి వేరుపడిన కుటుంబాలు వేల సంఖ్యలో ఉన్నాయి.కానీ వారికి నేటికీ రేషన్‌కార్డులు లేవు.రేషన్ కార్డు కావాలని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ,మీసేవ కేంద్రాల చుట్టూ పేదలు చెప్పులరిగేలా తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. కొత్తగా వివాహం చేసుకొని పిల్లలు పుట్టి ఏండ్లవుతున్నా రేషన్ కార్డులు వారికి లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యం అందడం లేదు.

సంక్షేమ పథకాలకు అర్హతకు రేషన్ కార్డు ప్రామాణికం

రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందాలంటే దానికి రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటుంది.ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథకాలైన రేషన్‌బియ్యం, పలు సబ్సిడీ స్కీములు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫ్యామిలీ, ఇన్కమ్ సర్టిఫికెట్, బీసీరుణాలు, దళిత బంధు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ రుణాలు, ఇవిగాక ప్రభుత్వం ద్వారా లబ్ది పొందే అనేక అవసరాలకు రేషన్‌కార్డును ప్రామాణికంగా ప్రభుత్వం తీసుకుంటుంది.పేదలకు ఎంతో అవసరమైన రేషన్‌కార్డుల ప్రాధాన్యతను అర్థం చేసుకొని తెలంగాణ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇకనైనారేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అర్హులందరికీ రేషన్‌కార్డులివ్వాలి
తెలంగాణవ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మటపల్లిసైదులు



జిల్లావ్యాప్తంగా అనేకమంది రేషన్‌కార్డులు లేక తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఏ ఒక్క కుటుంబానికి రేషన్‌కార్డులివ్వలేదు.దీంతో అర్హులైన పేదలు సంక్షేమపథకాలను కోల్పోతున్నారు.కాబట్టి ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి.

రేషన్‌కార్డు లేక సంక్షేమపథకాలను కోల్పోతున్నాం
కొంగల సురేష్, అక్కలదేవిగూడెం



నాకు వివాహమై మూడేండ్లవుతున్నా నేటికీ రేషన్ కార్డు మంజూరు కాకపోవడంతో బియ్యం రావడం లేదు.నాకు నా భార్యతో పాటు పుట్టిన పాపకు బియ్యం ఇవ్వడం లేదు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకుంటే రేషన్‌కార్డు ఉండాలని అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వం వెంటనే నాకు రేషన్‌కార్డు మంజూరు చేయాలని కోరుతున్నా.

నెచురోపతి వైద్య కళాశాల విభజన ప్రక్రియ పూర్తి చేయండి

నవతెలంగాణ-అర్వపల్లి

మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ ప్లానింగ్ కమిషన్ మెంబర్ ప్రస్తుత తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ చైర్మెన్ డా.వేణుగోపాలాచారిని కలిసి నెచురోపతి డిస్పెన్సరీల ఏర్పాటుకు కృషి చేయాలని విన్నవించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత నెచురోపతీ డిపార్ట్మెంట్ విబజన ప్రక్రియ జరగలేదని, త్వరితగతిన విభజన ప్రక్రియ పూర్తి చేసి తెలంగాణ వాళ్లకు ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు.దీనికి ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నెచురోపతి వైద్యులసంఘం గౌరవ అధ్యక్షులు డా.రాజీవ్ ఆనంద్,అధ్యక్షులు డా.చినపాక మణిరత్నం,డా. మోహన శైలజ,డా. అనిల్ పాల్గొన్నారు.ఔ

కనుల పండువగా మహాసుదర్శన నర్సింహాహోమం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని తమ్మరబండపాలెం గ్రామంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన ఆలయంలో వేదపండితుల ఆధ్వర్యంలో శ్రీ సుదర్శన నర్సింహాహోమం మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ దేవాలయాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని బంగ్లా గ్రామానికి చెందిన గుంటకండ్ల వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతి మృతి చెందారు.ఆయన భౌతికాయానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఢీకొత్తపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ యానాల నంసింహారెడ్డి తండ్రి రవీందర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్, గుంటకండ్ల మణిమాల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య,మార్కెట్‌కమిటీవైస్‌చైర్మెన్ యారాల రామిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య,బీఆర్ఎస్ మండల నాయకులు దోమల బాలమల్లు, పొదిల రమేశ్, చిల్లర చంద్రమౌళి, ఈదుల కిరణ్, గుంటకండ్ల ముకుందా రెడ్డి పాల్గొన్నారు.



బీసీ సింహగర్జనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఈనెల 6న నల్గొండలో నిర్వహించే బీసీలసింహగర్జనను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ కోరారు.మంగళవారం స్థానిక పద్మశాలి సంఘం భవనంలో బీసీల సింహగర్జన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోకనబోయన రమణ, మిర్యాలగూడ విద్యుత్ బిసి సంఘం నాయకులు మారం శ్రీనివాస్, జిల్లా యువజన అధ్యక్షులు మునాసు ప్రసన్నకుమార్, బీసీ సీనియర్ నాయకులు సత్యం,ముఖ్య అతిథులుగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, పున్న రాములు, పోలగాని వెంకటేశ్వర్లు, నల్లగంతుల నాగభూషణం, పల్ల వెంకటయ్య, రాపోలు వెంకటేశ్వర్లు, చిలువేరు బిక్షం, బోగోజు రవి, శిరసనగండ్ల ఈశ్వరాచారి, బైరోజు రవి, వాలుగొండ బ్రహ్మం, కొంగరి నారాయణ, దువ్వ చంద్రశేఖర్, సింగం లక్ష్మీనారాయణ, పల్లెబోయిన సతీష్, కల్లూరి సత్యం, తదితరులు హాజరవనున్నారు.



అంజయ్య సేవలు మరువలేనిది

నవతెలంగాణ-మిర్యాలగూడ

కార్మికుల కోసం పని చేసిన నకిరేకంటి అంజయ్య సేవలు మరువలేదన్నారు.పేద కుటుంబం నుంచి వచ్చిన అంజయ్య ఎఫ్‌సీఐలో క్యాజువల్ వర్కర్‌గా పని చేసి సీఐటీయూ నాయకుడిగా కార్మికులకు అండగా నిలిచారన్నారు.అనేక కార్మిక సంఘాలు ఏర్పాటు చేయడంతో కీలక పాత్ర పోషించారన్నారు. అంజయ్య ఆశయాలను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ ఎల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సహాయకార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవన నిర్మానకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బీఎం.నాయుడు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు భావండ్లపాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మీ, యూనియన్ అధ్యక్షులు మందరాజు, నాయకులు ఎస్పీ నాయక్, నాగుల్‌మీరా, గోవర్ధన్‌రెడ్డి, సురేందర్, నాగేందర్,బుచ్చిబాబు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడు రిమాండ్

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలపరిధిలోని చర్లగూడెం గ్రామానికి చెందిన మైనర్ బాలిక కిడ్నాప్ కేసు నిందితుడు మాధగోని మహేష్‌ను హైదరాబాదులోని వారి బంధువుల ఇంటి వద్ద ఉండని సమాచారం అందడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని మర్రిగూడ ఎస్సై రేంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు సెక్షన్ 366 ఏ ప్రకారం కేసు నమోదు చేశామన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని అంగన్వాడీసెంటర్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ యశోద హాజరై మాట్లాడుతూ ముర్రుపాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు.డబ్బా పాలు వద్దు-తల్లిపాలు ముద్దని, బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం వలన ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కౌసల్య,అంగన్వాడీ టీచర్లు రమాదేవి,విమలాదేవి, లక్ష్మి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలగాణ-త్రిపురారం

త్రిపురారం మండల కేంద్రం రైతు వేదికలో మంగళవారం 64 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే నోములభగత్ అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి, ఎంపీపీ పాండమ్మ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నరేందర్, మాదా ధనలక్ష్మి, తహసీల్దార్ ప్రమీల, ఆర్ఐ సైదులు పాల్గొన్నారు.

న్యాయవాది మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-కోదాడరూరల్

జిల్లాలోని భువనగిరి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ మంగళవారం తెల్లవారు జామున గుండెపోటుతో మరణించారు. ఆయన ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ (ఐలూ) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పని చేస్తున్నారు.ఆయన మృతి పట్ల బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఐలూ సూర్యాపేట జిల్లా కన్వీనర్ వేజెళ్ళ రంగారావుతో పాటు పలువురు ఐలూ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఒక నిమిషం మౌనం పాటించి తమ సంతాపం ప్రకటించారు.ఐలూ కార్యదర్శిగా ఇస్మాయిల్ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పాలేటి నాగేశ్వర్‌రావు, ఈదుల కృష్ణయ్య, షేక్‌రంజాన్‌భాషా,ముల్కవెంకటరెడ్డి, గట్ల నర్సింహారావు, చల్లా కొండల్‌రెడ్డి, ఉయ్యాల నర్సయ్య, బెల్లంకొండ గోవర్ధన్, జూనియర్ న్యాయవాదులు ఎస్‌జే.పాషా, కంచర్ల శరత్, కోదండపాణి, సామానవీన్, దొడ్డ శ్రీధర్, చలం, హేమలత తదితరులు పాల్గొన్నారు.

సుదర్శన సహిత శ్రీలక్ష్మీనారసింహస్వామి హోమం

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ఉండ్రుగొండ గ్రామంలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అధికశ్రావణమాస పౌర్ణమి సందర్భంగా సుదర్శన సహిత శ్రీలక్ష్మీనరసింహస్వామి హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. సుమారు 15 దంపతులుహోమంలో పాల్గొన్నారు.100 మందికి అన్నప్రసాద వితరణ జరిగింది.14-8-2023,అధికశ్రావణమాసశివరాత్రి పర్వదిన సందర్భంగా శ్రీఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయప్రాంగణములో కొలువైయున్న శ్రీఉమామహేశ్వరస్వామివారికి మహన్యాసపూర్వక శతరుద్రాభిషేకము జరుగునని (11ఋత్విక్కులు 11పర్యాయములు) (11ఌ1౯121..రుద్రములతో)ఆలయకమిటీవారు తెలుపుతూ అట్టి మహత్కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

పేద విద్యార్థుల అభివృద్ధే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదవారు విద్యకు దూరమైనప్పుడు విద్య పేదవారి చెంతకు వెళ్లాలనే లక్ష్యంతో కస్తూరి ఫౌండేషన్ ముందుకు సాగుతున్నది. దానిలో భాగంగా మంగళవారం యూపీఎస్ గాంధీపార్క్, ఎంపీపీఎస్ నందిపాడు ప్రభుత్వ పాఠశాలల యందు విద్యనభ్యసిస్తున్న 350 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులను కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్ కస్తూరి చరణ్ సహకారంతో ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య అందజేశారు.ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థుల అభివృద్ధి కోసం కస్తూరి ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు.ఎప్పుడు పేదవారు మా ఫౌండేషన్ దగ్గరికి వచ్చిన వారికి ఎల్లవేళలా సహకారం అందిస్తామన్నారు.అంపశయ్యపై అవసాన దశలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కూడా మా ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఆంగోతు కురువానాయక్, కృష్ణవేణి ఫౌండేషన్ సభ్యులు నవీన్‌రెడ్డి, సిద్ధు, ఉపాధ్యాయులు నాగేందర్, సురేందర్, వాణిశ్రీ, రాంరెడ్డి, కిరణ్, రాజ్యలక్ష్మి, హరీష్‌చంద్ర, సేవియానాయక్, యాదగిరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఎస్సైగా మోహన్‌యాదవ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐగా బండి మోహన్ యాదవ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.షీటీం ఎస్సైగా పని చేసిన మోహన్ ట్రాఫిక్ ఎస్సైగా బదిలీ పై వచ్చారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచనలు ఆదేశాల మేరకు పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తన వంతు చర్యలు తీసుకుంటానని తెలిపారు. దుకాణాల నిర్వాహకులు, ఫుట్‌ఫాత్ చిరు వ్యాపారులతో పాటు ఆటో వాళాలు పోలీసు వారి సూచనలు పాటించి ట్రాఫిక్ అంతరాయము కలగకుండా సహకరించాలని కోరారు.



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, తెలంగాణ రాష్ట్రంలో రైతుల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జేడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా రైతు బీమాకు అర్హత కలిగిన రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలని ఈనెల 5 వరకు గడువు ఉందన్నారు. రైతు బీమాకు దరఖాస్తు చేసుకోకపోవడం వల్ల ప్రమాదవశాత్తు మరణించిన రైతు కుటుంబాలు వీధిన పడే ప్రమాదముందని, గ్రామీణ ప్రాంతంలోని రైతులందరికీ కూడా రైతు బీమాపైన అవగాహన కలిగించి దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని సూచించారు.దేశంలోనే తెలంగాణ వరి అత్యధికంగా పండిస్తున్న జిల్లాగా ముందుందని, పలు రకాల పంటలను సాగు చేయడంలో కూడా నల్గొండనే ముందు ఉండడం గర్వకారణమన్నారు.

చిరు వ్యాపారుల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో చిరు వ్యాపారుల సముదాయం అస్సోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా నేలంటి వెంకట రమణ, బొంతల రామకృష్ణరెడ్డి,అధ్యక్షులు గా లోడే చిరంజీవి, ఉపాధ్యక్షులు గా నాతి శ్రీను, చింతకాయల శివకృష్ణ, ప్రధాన కార్యదర్శి గా పున్న మురళి, సహాయ కార్యదర్శి లుగా మామిడి యాదయ్య జోర్రిగల నరేందర్, ఎగ్గె లింగస్వామి, కోశాధికారి గా తోట స్వామి లుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చిరంజీవి మాట్లాడుతూ సంగం అభివృద్ధి కి తోడ్పాటునందిస్తూ, వ్యాపారుల సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉంటానని తెలిపారు. నా ఈ ఎన్నికకు సహకరించిన అందరికి ధన్యవాదములు తెలిపారు.

ఏడవ రోజు సాగిన పల్లె పల్లెకు కాంగ్రెస్

నవ తెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్ ఆధ్వర్యంలో చేపట్టిన పల్లె పల్లెకు కాంగ్రెస్ గడపగడపకు శ్రీధర్ కార్యక్రమం మంగళవారం ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శ్రీధర్ ఆ వార్డులో పర్యటించి ప్రజలకు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వివిధ వర్గాల ప్రజలను కలిశారు. వరి పొలంలో నాట్లు వేశారు.ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ గుణగంటి రాజు గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జ్యోతిబస్, ముద్దం విజయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పుగిల్ల శంకర్, కొత్తపల్లి ఎల్లయ్య, సమ్మెట నాగరాజు పాల్గొన్నారు.

హైదరాబాద్ నుంచి మునుగోడుకు వెంటనే సిటీ బస్సులు నడపాలి

నవతెలంగాణ - చండూర్

అవ్వారు వేణుకుమార్ తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ యువజన జేఏసీ చైర్మెన్ హైదరాబాద్ నుంచిమునుగోడు నియోజకవర్గానికి బస్సు సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారని వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ యువజన జేఏసీ చైర్మన్ అవ్వారు వేణు కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజలు పడుతున్న అవస్థలు, ,విద్యార్థులు బస్సు సదుపాయాలు లేకపోవడంతో మండల కేంద్రాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చండూర్,మర్రిగూడెం,నాంపల్లి,మునుగోడు మండల కేంద్రాలకు ఆయా మండలంలో గ్రామాల నుంచి బస్సు సౌకర్యం సరిగా లేదని ఆయన అన్నారు.ఈ నియోజకవర్గంలోని ప్రజలు ఉపాధి, ఉద్యోగాల పనుల కోసం , విద్యార్థులు చదువుకుల కోసం ఉత్తరము వైపు చౌటుప్పల్,తూర్పు వైపు కనగల్,దక్షణం వైపు కొండ మల్లె పల్లి, పడమర వైపు మాల్ ప్రధాన కేంద్రాల నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తారని ఆయన పేర్కొన్నారు. అధికారులు స్పందించి తక్షణమే బస్సులు ఏర్పాటు చేయాలన్నారు.

ఇస్మాయిల్ మరణం తీరని లోటు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఐలు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి. ఇస్మాయిల్ మరణం యాదాద్రి భువనగిరి జిల్లా ఐలు ఉద్యమానికి, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటని నల్లగొండ జిల్లా ఐలు ప్రధాన కార్యదర్శి అనంతుల శంకరయ్య, నాయకులు తండు వెంకటేశ్వర్లు, నర్సొజి, మురళీకృష్ణ, శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భువనగిరి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాదిగా గత 30 సంవత్సరాలుగా పేద ప్రజలకు సేవలు చేయడమే కాకుండా న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడని తెలిపారు. విద్యార్థి దశ నుండి ప్రజా సమస్యలపై పోరాడుతూ అంచలంచెలుగా రాష్ట్రస్థాయి నాయకునిగా ఎదిగి న్యాయవాదులకు సేవలను అందించారని పేర్కొన్నారు.

తెలంగాణ సాహిత్యానికి సూర్యచంద్రులు..దాశరథి, డాక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

తెలంగాణ సాహిత్యానికి.దాశరథి, డాక్టర్ సి.నారాయణరెడ్డిలు సూర్యచంద్రులు అని ఆచార్య సాగి కమలాకర శర్మ, ఆచార్య సూర్య ధనుంజయ్. పేర్కొన్నారు.మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్య , సి.నారాయణరెడ్డి ల జయంతి స్మారక ఉపన్యాస కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సిహెచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్య , శ్రీరామనారాయణరెడ్డి ల పాటలు తమ చిన్నప్పటి నుంచి శ్రోతలను ఎంతగానో ఆకర్షించాయని అన్నారు . వారి బాటలో ఎన్నో సాహిత్య విలువలు ఉన్నాయని కొనియాడారు ఈ సందర్భంగా ముఖ్య ప్రసంగకర్తగా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య సూర్య ధనంజయ , సి నారాయణ రెడ్డి గీతం సాహిత్యం అనే అంశంపై మాట్లాడుతూ తెలుగుదనానికి నిలువెత్తు సంతకం సినారే అని కొనియాడారు. సినారే విశ్వంభరా నాగార్జునసాగర్ జనాలపై వారు విస్తృతంగా ప్రసంగించారు. ఆచార్య సాగి కమలాకర్ శర్మ మాట్లాడుతూ దాశరథి జీవితం సాహిత్యం అనే అంశంపై ప్రసంగించారు. శ్రమజీవుల బడుగు వర్గాల పక్షంలో నిలబడి స్వాతంత్ర పోరాటం చేశాడు జైలుకు పోయి కఠిన శిక్షను అనుభవించాడు నిజాం నవాబును ఎదిరించిన విప్లవ కవి దాశరథి అతనిది కేవలం కుర్చీలో కూర్చొని బల్లల మీద కాగితంపై రాసే కవిత్వం కాదు విప్లవజాలలో కాలిన కఠిన శిక్షణ నుంచి వచ్చిన కవిత్వమని వారు తెలియజేశారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో జీఆర్ఎఫ్ సాధించిన బ్యాచ్ విద్యార్థి రవికిరణ్ ను జూరఫ్ నెట్టు సెట్టు సాధించిన వేముల శేఖర్ ను నెట్టు సాధించిన అనిల్ కుమార్ ను ఉపకులపతి గోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. చదువులో ముందుండే వారికి విశ్వవిద్యాలయం అన్ని విధాలుగా సహకరిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ అరుణ ప్రియ ఓ ఎస్ డి వి సి అల్వాల రవి ఆడి సెల్ డైరెక్టర్ అంజి రెడ్డి తెలుగు శాఖ అధ్యాపకులు ఇతర అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ -చిట్యాలటౌన్

తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డి డబ్ల్యూ ఓ కృష్ణవేణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని బిడ్డకు ఇది మొదటి టీకాగా పనిచేస్తుందన్నారు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు హెల్త్ చెకప్ లు, అంగన్వాడీ కేంద్రం నుండి ఆరోగ్య లక్ష్మి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భోజన వసతి కార్యక్రమాన్ని కృష్ణవేణి ప్రారంభించారు. డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి ఒక్క గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కవిత, ఏ సి డి పి ఓ వెంకటమ్మ, హెల్త్ సూపర్వైజర్ నరసమ్మ, సిహెచ్ఓ కళ్యాణ్ చక్రవర్తి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా, అంగన్వాడీ టీచర్లు అపర్ణ, దాడి అరుణ, బుజ్జమ్మ ,జ్యోతి ,శోభారాణి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ మండలంలోని అన్నారెడ్డిగూడెంలో డబల్ బెడ్రూం ఇళ్లను అర్హులైన వారికి కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు మాట్లాడుతూ అన్నారెడ్డి గూడెంలో 75 డబల్ బెడ్రూంల పంపిణీలో కొంతమంది అనర్హులకు కేటాయించారని తెలిపారు .వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ బోధనం వెంకటరెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

రైతుల పక్షానే బీఆర్ఎస్

నవతెలంగాణ -చండూర్

గట్టుప్పల లో 2016 సర్వే నెంబర్ లో ఉన్న రైతుల పక్షాన బీఆర్ఎస్ ఉందని వారికి సహాయ సహకారాలు అవసరమున్న పార్టీ నాయకత్వం ముందుండి సహకరిస్తుందని, గట్టుప్పల మండల ఆ పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం కూడా ప్రతి సందర్భంలో వారి వెంట ఉన్నామని, ఇకముందు కూడా ఉంటామని రైతులకు న్యాయం జరిగే వరకు వెంట ఉంటామని అన్ని రకాల సహాయ సహకారలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు సత్తయ్య, మదగాని వెంకటేష్, కర్నాటి అబ్బయ్య, భిమగాని యాదయ్య బాల్ రెడ్డి పాల్గొన్నారు.

దంత పరిరక్షణ ప్రధానం

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

ప్రతి ఒక్కరు దంత పరిరక్షణ చేయడం ప్రధానమని దంత వైద్యులు రాజబాబు, విద్యాసాగర్ పేర్కొన్నారు. నార్కట్ పల్లి పట్టణం లో, మంగళవారం కామినేని దంత వైద్యశాల వైద్యులు నోటి పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా గ్రామంలో ప్రధాన కూడళ్లలో ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకు నోటి పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దంత పరిరక్షణ కోసం ఆగస్టు ఒకటి నుంచి ఏడో తేదీ వరకు ఉచితంగా కామినేని దంత వైద్య కళాశాలలో దంతాలను శుభ్రం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు ,, సూర్యకాంత్, డాక్టర్ రాధిక మిత్ర , డాక్టర్ల బృందం , పి.ఆర్ ఓ గణేష్, చంద్రశేఖర్, నర్సింగ్ రావు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

భారీగా తహసీల్దార్ల బదిలీలు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లాలో భారీగా తహసీల్దార్ల బదిలీలు జరిగాయి. జిల్లాలోని 22 మండలాల తహసీల్దారులను ప్రభుత్వం బదిలీలు చేసింది. ఈ మేరకు మంగళవారం ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని గట్టుపల్, నకిరేకల్, కేతపల్లి, నేరేడు కొమ్ము మండలాల తాసిల్దార్ లను మినహాయించి మిగతా వారందరినీ బదిలీ చేశారు. మాడుగుల పల్లి మండలానికి సంబంధించిన తాసిల్దార్ ను కూడా బదిలీ చేసినట్లు పేర్కొన్న ప్రస్తుతానికిబదిలీ చేయడం లేదని సమాచారం.కాగా జిల్లాలోని దేవరకొండ తహసీల్దార్ జీఎన్ .రాజు, దామరచర్ల తహసీల్దార్ జీరా గణేష్ కు డిప్యూటీ కలెక్టర్ లాగా పదోన్నతి కల్పించారు.

అత్యధికంగా సూర్యాపేట జిల్లా నుండి

జిల్లాకు బదిలీపై వస్తున్న నూతనతహసీల్దార్ల లో అత్యధికంగా సూర్యాపేట జిల్లా నుండి వస్తున్న వారు ఉన్నారు. ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొన్న ప్రకారం జనగామ జిల్లా నుంచి 5, రంగారెడ్డి జిల్లా నుంచి 6, సూర్యాపేట నుంచి 8 మంది, యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి 2, వికారాబాద్ జిల్లా ఒక్కరు జిల్లా కు బదిలీ చేయబడ్డారు.

సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ- నకిరేకల్

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ లో చేరుతున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేతపల్లి మండలం భీమారం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 80 మంది ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు కోట విజయ సైదులు, కోట శ్రీను, ఈట మహేష్, కోట సతీష్, రమేష్, మల్లేష్, గూడపురి పాపయ్య, సిహెచ్. బాల, జి. ఎలీషయ్య, బి. సుందరి, ఏ. మారయ్య, కె. లాజర్, జె. అబ్రహం, జి. మమతా, కే. నాగరాజు, డి. చంటి, ఈ. దనయ్య తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాగార్జున రాం చంద్రయ్య, వడ్డేపల్లి చంద్రమ్మ లు మృతి చెందారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దైద రవీందర్ మృతుల కుటుంబ సభ్యులకు 5000 రూపాయల చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు.వారివెంట కాంగ్రెస్ నాయకులు కందాటి రమేష్ రెడ్డి,చిన్నకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్ , మాజీ సర్పంచ్ బోయపల్లి స్వామి వార్డు మెంబర్లు మామిడి నగేష్ , బాజ నర్సింహ , తదితరులు పాల్గొన్నారు.

మండలంలోనిఉరుమడ్ల గ్రామానికి చెందిన మృతుల కుటుంబాలకు కంచర్ల బ్రదర్స్ సోమవారం ఆర్థిక సహాయం అందించారు. మృతులు సామ యాదిరెడ్డి, సుంకరి యాదమ్మ, పాకాల లక్ష్మయ్య, గుర్రం జ్యోతి కుటుంబాలకు పదివేల రూపాయల చొప్పున బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్ , గ్రామ శాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వాస్తవం లేదు....

నవతెలంగాణ - చండూర్

గట్టుప్పల్ మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి 216 సర్వేలో ఇటీవల ఓ పత్రికలో వచ్చిన కథనంలో అధికార జెడ్పిటిసి సభ్యుడు రైతులను బెదిరిస్తున్నాడని వచ్చిన ఆరోపణలు సరి కాదని, అందులో వాస్తవం లేదని చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం తెలిపారు.. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు 216 ప్రభుత్వ భూమి సర్వే లో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. వాస్తవాలు గ్రహించాలన్నారు.

పంటలు పరిశీలన

నవతెలంగాణ- చండూరు

చండూరు మండలం పరిధిలోని శీర్దేపల్లి, పుల్లెంల గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పర్సనబోయిన మల్లేష్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పంటలు పరిశీలించారు. ఈ పరిశీలనలో ప్రస్తుతం సాగు చేస్తున్న పత్తి,వరి పంటలను పరిశీలించారు. పత్తి పంటలో ప్రస్తుతం వేరు కుళ్ళు, వడలే తెగులు ఉన్నట్లుగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వో నాగార్జున, ధరణి, రైతులు కే .ఆంజనేయులు పాల్గొన్నారు.



సభ్యత్వ జీవిత బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని చీమల కొండూరు గ్రామానికి చెందినబీఆర్ఎస్ కార్యకర్త మంగ పర్వతాలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. పార్టీ సభ్యత్వ బీమా రూ.2లక్షల చెక్కు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో సర్పంచ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెర జాంగిర్, మాజీ సర్పంచ్ సత్తయ్య, జీడికపల్లి ఎల్లయ్య, శీల పర్వతాలు, మంగ పాండు, నారీ శ్రీశైలం, మంగరాజు నర్సింగరావు, ఇక్కిరి సోములు, కడగంచి సాయిలు , శంకర్,వి మల్లేశం, కనకయ్య, కావలి కృష్ణ, ఇక్కిరి పర్వతాలు, తండ లక్ష్మి, బుగ్గ అండాలు, కరికి మాధవి, మంగ ఐలమ్మ యువకులు పాల్గొన్నారు.



నిందితులను కఠినంగా శిక్షించాలి

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగికదాడికి పాల్పడిన హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి యిక్కిరి సహదేవ్ డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం పార్టీ కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన జాతులపై కొండపై నివసించే ఆదివాసులను వెళ్లగొట్టి, అడవిలో ఉన్న సంపదను పెట్టుబడిదారులకు అప్పజెప్పాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మామిడాల బిక్షపతి, కల్లెపు అడవయ్య, నేరేడు స్వామి, మారుజోడు సిద్దేశ్వర్, ఎలగందుల సిద్దులు, కుమారస్వామి, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మిలో వికలాంగులకు రిజర్వేషన్ పట్ల హర్షం

నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంత ఇల్లు లేనటువంటి నిరుపేదలకు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేయాలని జీవో నెంబర్ 33 విడుదల చేయడం పట్ల వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జీవో పేర్కొన్న విధంగా లబ్ధిదారులు ఎంపికలో ఐదు శాతం వికలాంగులకు కేటాయించే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని లేనియెడల ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ప్రకటన విడుద లచేసిన వారిలో జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ కోశాధికారి బొల్లెపల్లి స్వామి మహిళా కన్వీనర్ కొత్త లలిత ఉన్నారు.

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఆలేరు టౌన్: పది రోజులపాటు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ టీడీపీ జిల్లా నాయకులు మల్రెడ్డి సాంబి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. వర్షాల కారణంగా పంట చేలు దెబ్బతిన్నాయన్నారు. కొన్ని చేలు నీట మునియాయని తెలిపారు. వ్యవసాయ అధికారులు వంట నష్టపోయిన రైతులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు.

హుండీ లెక్కింపు

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గల హుండీలను ఈనెల 4వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు లెక్కించనున్నట్టు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్ బాబు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

పోషక విలువలతో కూడిన ఆహారమే రాగి జావ



నవ తెలంగాణ-ఆలేరుటౌన్

పోషక విలువలతో కూడిన ఆహారమే రాగి జావ అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆలేరు ప్రధానోపాధ్యాయులు సూరేపల్లి నారాయణ అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అల్పాహార సమయంలో రాగిజావ అందించడం ఆరోగ్యానికి చాలా మంచిదని, ఎన్నో పోషక విలువలు ఈ రాగిజావలో ఉన్నాయని, రక్తహీనత తగ్గించడంలో ఈ రాగిజావ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బెల్లం ద్వారా శరీరానికి ఇనుము అందుతుందని, రాగులు పీచు పదార్థమని ఈ మూడింటి కలయిక ఐన రాగిజావ సేవించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగమైన అన్నారు. పోషక విలువల కోసం ఒకరోజు గుడ్డు ఒకరోజు రాగిజావ ప్రభుత్వ సూచనలు మేరకు అందిస్తున్నామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్, శ్యామసుందరి, శేఖర్, హరనాథ్ రెడ్డి, సోమరాజు, మురళి, కాజా అలీ, నవీన్, సాంబశివ, వేణు, విజయలక్ష్మి, మేరీ స్వరూపరాణి, కవిత, మీరా, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం



నవతెలంగాణ -బొమ్మలరామరం

డబ్బా పాలు వద్దు, తల్లిపాలే ముద్దని అంగన్వాడీ టీచర్ సంగి ఉమారాణి అన్నారు.మండలంలో మర్యాల గ్రామంలో మంగవారం అంగన్వాడి (1) ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు జయశ్రీ, తల్లులు పావని, శాంతి,ఫాతిమా,సనా బేగం, లావణ్య, సంధ్య , స్రవంతి ,గర్భిణీలు ,బాలింతలు పాల్గొన్నారు.

ఆలేరురూరల్:మండలంలోని ప్రతి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని సిడిపిఓ చంద్రకళ అన్నారు .మంగళవారం ఐసిడిఎస్ ఆలేరు ప్రాజెక్టులో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు చెందిన అంగన్వాడి టీచర్స్ మరియు హెల్త్ స్టాపు ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఆఫీసు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం పై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ ఉమారాణి, ఆండాలు, హెల్త్ సూపర్వైజర్ పెద్ద లక్ష్మి, అంగన్వాడి టీచర్లు అరుణ, రాజ్యలక్ష్మి ,ఆండాలు, పద్మ, లక్ష్మి, సుధారాణి ,ప్రమీల, బాలమణి, యాదలక్ష్మి, ప్రియాంక ,సంపూర్ణ ,కావ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : తల్లిపాలతోనే శిశువుకు మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని సిడిపి ఓ చంద్రకళ అన్నారు. ఆలేరు పట్టణంలో మంగళవారం తల్లిపాల వారోత్సవం ఆలేరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ కార్యాలయం నుండి పట్టణంలోని జాతీయ రహదారితోపాటు, పలు వీధులలో గుండా ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ర్యాలీ నిర్వహించారు.
బస్టాండ్ చౌరస్తా ఆవరణలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వి ఉమారాణి, ఏ అండాలు, సూపర్వైజర్ పెద్దలక్ష్మి, వివిధ మండలాల అంగన్వాడీ టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అడ్డగూడూర్ : తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు తల్లిపాల వల్ల కలిగే లాభాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ శారద, పి హెచ్ ఎన్ బిస్మిల్లా, హెల్త్ విజిటర్స్ సరోజన, హెల్త్ అసిస్టెంట్ లు రాజీవ్, జ్యోతి మేరీ, జి లలిత కుమారి, వెంకటరమణ, మరియ రాణి, విజయ, గీత, ఐసిడిఎస్ సూపర్వైజర్ మధురమ్మ, ఆశ వర్కర్స్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట: తల్లిపాలే పిల్లల రోగ నిరోధక శక్తి పెంచడంతోపాటు వారి ఎదుగుదలకు ఎంతగానో దోహదపడతాయని, తల్లి పాల ప్రాముఖ్యతను గురించి ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరికి వివరించాలని ఐసిడిఎస్ సిడిపిఓ శైలజ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో సైకిల్, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. ఇది మన అందరి బాధ్యతాన్ని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత, ఏపీఎం రాం ప్రసాద్, పోషణ అభియాన్ బీసీ అశోక్, అంగన్వాడీ టీచర్లు, ఆశలు, స్కూల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ -నకిరేకల్

పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేల నష్టపరిహారం ఇవ్వాలనీ ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో రైతులు వేసుకున్న పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు.జిల్లాలో సుమారు 25 మండలాల్లో 300 పైగా గ్రామాలలో సుమారు 33 వేల ఐదువందల ఎకరాలకు పైగా పంట నష్టం నష్టపోయినట్లు తెలుస్తుందన్నారు. వరి, నిమ్మ ,బతాయి, పత్తి, కూరగాయల పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట సత్యం, జానపా టి దేవయ్య, పసుపులేటి సోమయ్య, పుట్ట కలమ్మ, సాయిలు, పిట్టల అనిల్, వెంకన్న పాల్గొన్నారు.



వేద పండితులతో గొంగిడి నివాసంలో చండీయాగం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

వేద పండితులతో, మంత్రోచరణాల తో శాసన సభ్యురాలు రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, సిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి దంపతులు వారి నివాసం వద్ద మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. చండీయాగంలో రెండవరోజు, రాజశ్యామలా, ప్రత్యంగిరా, వారాహీ ఉగ్రచండీ ఆరాధన, లలితా త్రిపురసుందరీఅమ్మవారికి సుగంధ ధ్రవ్యాభిషేకములు, మంగళచమడికా హవనం, పూర్ణ ఫలమైన నారికేళములు వెయ్యి, విశేష ద్రవ్యములతో రాజశ్యామలా హవనం, మహావిద్యా హవనం, రుద్ర మన్యుకల్పహవనాలు, మంగళవారం పౌర్ణిమ కలిసిన విశేషమున సాయంత్రం శ్రీచక్రార్చన, కంచి లో మాత్రమే ప్రతి పౌర్ణమికీ నిర్వహించే హేమ కామాక్షీ దీపయంత్రార్చన ను పౌర్ణమి వేళ, వేద పండితులు పాండురంగ శాస్త్రి , కంచిపీఠ సిద్ధాంతి ,సుబ్రహ్మణ్య శాస్త్రి నిర్వహించారు. అనంతరం 36 రకములైన వివిధ హారతులతో అమ్మవారిని అర్చించడం, తీర్థ ప్రసాద వినియోగం చేపట్టారు. బుధవారం లక్ష్మీనారాయణ సుదర్శన సంపుటిత చండీయాగం 2 వేల తామరపూలతో చేయడం, సాయంత్రం 11 వందల మృత్తికా లింగములకు 96 రకములైన ద్రవ్యములచే అభిషేకకార్యక్రమలు నిర్వహించనున్నారు.

మృతుల కుటుంబానికి బియ్యం పంపిణీ

ఆలేరు రూరల్: మండలం లోని టంగుటూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గోధుమ కోమురమ్మ, జన్నె శ్రీశైలం, కవిడే కొమురయ్య గార్ల కుటుంబాల ను గ్రామ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ మంగళవారం పరామర్శించి ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నీల రామన్న, వార్డ్ సభ్యులు మద్దూరి కుమార్, చింతకింది నర్సింహులు, దాసి లలిత ఏసుబుషి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి అశోక్, నాయకులు ఎలగందుల వెంకటేశ్వర్లు, కళ్లేపు రమేష్, భుపెల్లి కేశవులు, కల్లేపు శ్రావణ్, ఇక్కిరి మధు, అందే రాములు, జన్నె శ్రీను, జూకంటి బయన్న తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబసభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-నాంపల్లి

మండలకేంద్రంలో బీజేపీ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి(రాజు) నాయనమ్మ పెద్దిరెడ్డి రాములమ్మ వారం రోజుల కింద మృతి చెందారు.మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నాంపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ కుంభం కృష్ణారెడ్డి సంజీవరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు.రాములమ్మ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తయ్య, సత్తార్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ గౌరవ అధ్యక్షులు వల్లెపు నాగర్జున ఆధ్వర్యంలో భవననిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు.నందికొండ మున్సిపాలిటీపరిధిలోని హిల్‌కాలనీ కమిటీ అధ్యక్షులుగా ఇబ్రహీం, కార్యదర్శిగా ఖలీల్ , కార్యవర్గ సభ్యులు ఎం.రాము, యాదయ్య, ఇస్మాయిల్,మురళి,పల్లావుల వెంకటరమణ, పశువుల కాశయ్య, వల్లపు రామకృష్ణ, నాని, కుతుబుద్దీన్, భవననిర్మాణకార్మికులు పాల్గొన్నారు.

వేములపల్లి ఎస్సైగా విజయ్‌కుమార్

నవతెలంగాణ-వేములపల్లి



వేములపల్లి ఎస్సైగా దాచేపల్లి విజయ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎస్సైగా పనిచేసిన ఎస్ఏ శ్రీను నల్లగొండ సీసీఎస్‌కు బదిలీ అయ్యారు.నల్లగొండలో సీసీఎస్‌లో విధులు నిర్వహించిన విజయ్‌కుమార్ వేములపల్లికి బదిలీ అయ్యారు.ఎస్సై విజయ్‌కుమార్ గతంలో రెండేండ్లకుపైగా వేములపల్లి ఎస్సైగా విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు.

మతవిద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-చండూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతూ మత రాజకీయాలు చేస్తుందని సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం మాధగోని నరసింహ భవనంలో నిర్వహించిన మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వలన దేశ ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కుల మతాల పేరుతో ప్రజలను విడదీస్తూ బిజెపి మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగిన దుర్ఘటనలకు దేశ ప్రధాని స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. కార్మికులకు నెలసరి వేతనం 19000 ఇవ్వాలని, కార్మికులు అందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. పార్టీ మండల కార్యవర్గ సభ్యుడు తిప్పర్తి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యులు నలపరాజు రామలింగయ్య, మండల పార్టీ సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, బరిగెల వెంకటేష్, దోటి వెంకన్న, గంటా రమేష్, సిహెచ్ ఉషయ్య, బండ మీది వెంకన్న, పల్లెనరసింహ, పల్లె శంకరయ్య, దోటి యాదయ్య, ఇరిగి నవీన్, కట్ట వెంకన్న, నగేష్, ప్రవీణ్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టిక ఆహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అమ్మనబోలు ఎంపీటీసీ కొంపల్లి సైదులు పేర్కొన్నారుఅమ్మనబోలు గ్రామంలో అంగన్వాడి కేంద్రం 3 లో మంగళవారం జరిగిన తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆయన మన



పాల్గొని మాట్లాడుతూ పౌష్టిక ఆహారాన్ని లబ్ధిదారులకు సక్రమంగా అమలు చేయాలని సూచించారు.తల్లులు ,పిల్లలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని, కోరారు. పిల్లలకు ఇవ్వాల్సిన ఎగ్స్, బాలామృత్ ఇతర ఏవైనా ప్రభుత్వం నుండి వచ్చిన తర్వాత సక్రమంగా అందేలా చూడాలని టీచర్ కి సూచించారు . కెసిఆర్ ప్రవేశపెట్టిన ఆడపిల్ల పుడితే 13000 రూపాయలు, అబ్బాయి పుడితే 12000 రూపాయలు చొప్పున అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తల్లులు మాకు డబ్బులు ఇంతవరకు రూపాయి రాలేదని, మా పిల్లలకు 11 నెలలు దాటుతున్న డబ్బులు రావడం లేదని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఎస్.మహాలక్ష్మి,బి.జయమ్మ బి.రేణుక, ఆర్ విజయలక్ష్మి. . తల్లులు తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదు

- శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ నేతివిద్యాసాగర్

నవతెలంగాణ-నకిరేకల్



అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులు దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ హెచ్చరించారు. మంగళవారం బి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు బచుపల్లి గంగాధర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కమల్ గార్డెన్స్ లో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలే తప్ప కక్ష సాధింపు ధోరణి ఉండొద్దన్నారు. తాను ఐదు దశాబ్దాలుగా రాజకీయాలు చేశానని, ఏనాడు కూడా పార్టీల గురించి ఆలోచించకుండా ప్రజలకు సేవలు అందించానని చెప్పారు. రెండుసార్లు ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానని, మూడుసార్లు ఎమ్మెల్సీగా గెలుపొందానన్నారు. నకిరేకల్ ఎంపీపీ పై ప్రజాప్రతినిధులుగా ఉన్న నాయకులు దౌర్జన్యానికి పాల్పడితే ఊరుకునేది లేదన్నారు. తాను శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గా ఉన్నప్పుడు ఛాలెంజింగ్ గా తీసుకొని నకిరేకల్ ఎంపీపీగా బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ ను చేశానన్నారు. మహిళా ఎంపీపీ అని చూడకుండా వారిని అగౌరవపరచడం తగదన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజిఆర్ కార్యకర్తలు తమ సత్తా చూపించాలన్నారు.

ప్రజల కోసం పనిచేస్తున్న... ఓట్ల కోసం కాదు :గంగాధర్ రావు

బి జి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజల కోసం పనిచేస్తున్నానే తప్ప ఓట్ల కోసం కాదని బిజిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బచుపల్లి గంగాధర్ రావు పేర్కొన్నారు. మంగళవారం జరిగిన జన్మదిన వేడుకలలో ఆయన మాట్లాడారు. తన భార్య ఎంపీపీగా ఎన్నికైన నాటినుండి గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పేద ప్రజలకు ఎన్నో విధాలుగా ఆర్థిక సహకారాలు అందిస్తున్నానని చెప్పారు. కొంతమంది వ్యక్తులు ఓట్ల కోసం ఆర్థిక సహకారం అందిస్తున్నారని ప్రచారం చేయడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. తాను ఒక వ్యక్తి కోసం మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానే తప్ప కాంట్రాక్టుల కోసం, డబ్బుల కోసం రాలేదని స్పష్టం చేశారు. అదే వ్యక్తి వల్ల తాను నిద్రలేని రాత్రులు ఎన్నో గడిపానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అధికారికంగా కానీ, అనధికారికంగా కానీ ఎక్కడ అవినీతికి పాల్పడలేదని తెగేసి చెప్పారు. పేద ప్రజల మనసును గెలుచుకున్న వాడే నిజమైన రాజకీయ నాయకుడని పేర్కొన్నారు. మహిళల పట్ల గౌరవం లేని నాయకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి, సర్పంచులు వలి శెట్టి స్వప్న, మల్లెబోయిన జయమ్మ, మాలే పవన్, ఎంపీటీసీలు గాధగోని శ్రీలత, దాసరి వీరార్జున్ రెడ్డి, లోడే సాగర్ నాయకులు సకినాల రవి, గాధగోని కొండయ్య సామ రవీందర్ రెడ్డి, నయీమ్ పాల్గొన్నారు.



స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూల్ లలో గత 50 ఏండ్లుగా పనిచేస్తున్న స్కూల్ స్వీపర్ల ను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండ జిల్లా పరిషత్ ముందు తెలంగాణ రాష్ట్ర జిల్లా మండల పరిషత్ స్కూల్ స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో 34వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో జి. కాంతమ్మ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అతి తక్కువ రూ1623, 4 వేల రూపాయల వేతనాలు చెల్లిస్తూ వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు.మరణించిన స్వీపర్ల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని, వయస్సు పైబడిన వారికి 15 లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇచ్చి 10,500 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరాహార దీక్షలో తెలంగాణ రాష్ట్ర మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పనస నరసింహ గౌడ్, ఉపాధ్యక్షులు ఎండి. సత్తార్, పి. ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి. అనీఫ్, కె. యాదగిరి, మహిళా అధ్యక్షురాలు పూలమ్మ, ఎం. నాగయ్య, లింగయ్య, ఎం. దేవి, కోటయ్య, వెంకటనారాయణ ఎస్. స్వామి చెన్న. కృష్ణయ్య నాగయ్య కృష్ణవేణి సోమలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన 102 వాహనం మంజూరు

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వము నుండి నూతనంగా ఒక 102 వాహనాన్ని ఇవ్వడం జరిగిందని ప్రభుత్వ వైద్యులు సయ్యద్ ఇక్బాల్ తెలిపారు. మండలంలోని గ్రామాల నుండి గర్భిణీ స్త్రీలను ప్రతి మంగళవారం సాధారణ పరీక్షల కోసం ఈ వాహనంలో ఉచితంగా ఆసుపత్రికి తీసుకువచ్చి మరల పరీక్షల అనంతరం వారి స్వగ్రామంలో దించి రావడం జరుగుతుందని, అదేవిధంగా నాంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన తల్లి బిడ్డను ఈ వాహనంలో వారి గ్రామాలకు చేర్చడం జరుగుతుందని తెలిపారు. అయితే 108 వెహికల్ ఎలా అయితే కాల్ చేసి పిలుచుకుంటామో అదే విధంగా 102 వాహనాన్ని కూడా గర్భిణులు లేదా వారి తోడు వచ్చే వారు, ఆశాలు, ఎయన్ యమ్ లు,వెహికల్ ని బుక్ చేసుకుని పిలిపించుకొని102 సర్వీస్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటి పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మంగళవారంస్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో మొక్కలు నాటే



కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ పోతుల సునీత రవీందర్, పాఠశాల ప్రిన్సిపాల్ ఈ. సుమ లావణ్య, ఉన్నత పాఠశాల డీన్ కాటమరాజు, ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి ఉపేందర్, పాఠశాల సిబ్బంది సుష్మ, మారుతి, యూసుఫ్, లోకేష్, వీరయ్య, ఉమా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కాచం కృష్ణమూర్తి ఆశయాలను కొనసాగిస్తాం

నవతెలంగాణ-మునుగోడు

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కాచం కృష్ణమూర్తి ఆశయాలను కొనసాగిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో కాచం కృష్ణమూర్తి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం జరిగిన వీరోచిత వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అగ్ర భాగాన నిలిచి వందలాది ఎకరాల భూమి పంపిణీ చేసిన ఘనత కృష్ణమూర్తి గారిది అని వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. నిరుపేదలకు భూమి పంచాలని కూలి పెంచాలని జరిగిన అనేక పోరాటాలలో కృష్ణమూర్తి గారు అగ్ర భాగాన నిలిచి పేదలకు అండగా ఎన్నో పోరాటాలు నిర్వహించారని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అర్హులైన ప్రజలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అర్హులైన వారందరికి వృద్ధాప్య పెన్షన్, వికలాంగులు, వితంతు, వివిధ వృత్తుల వారికి పెన్షన్లు 6000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గండమల్ల రాములు జిల్లా నాయకులు బొల్లు రవీందర్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి మిర్యాల భరత్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శివర్ల మహేష్, గోలి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

